Reg. No. M. 3152.

22-7-49 శుక్రవారము

జమీన్ రైతు

"THE ZAMIN RYOT" An Andhra National Kisan Weekly, Nellore.

సంపుటి 20 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 29



మాస్కోలో భారత రాయబారిగా నియమింపబడ్డ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణయ్య వివర్మకు లోకాభి చూడండి.



సెల్లూరు కొండపాల్లో 18 నేళ్ల యువతి ... కళాభివృద్ధి సమాజం ... కాంగ్రెస్ భరతనాట్య ప్రదర్శనం జరిగింది. ... ఎక్కువగా ప్రశంసించారు. ... ప్రతిభ ... (రాగాలు) ... రంజింపజేసింది.

— రా. వి.

...వ్యాపారాలమైపోయింది. ముఖ్యముగా సోవియట్ రష్యా రాజ్యాన్ని నిరసించినపోతే, వారి ప్రతిభాపూర్తి కాదు. ఈ కొంపను విజ్ఞానానికి శ్రీ రాధాకృష్ణన్ విజ్ఞానం చాలాదూరం.

రాధాకృష్ణన్ బరోడా ప్రసంగంలో దేశమంతా జాగ్రత్తగా గమనింపవలసిన సంగతు లున్నవి. "హింసాత్మకపోరు, శ్రీఘ్రం ఉత్తమ సంస్కారమార్గాన దేశాన్ని నడిపించుటకై దేశనాయకులు, సేవకులు అంతా గుర్తించవలసిన అంశములు అందులోవున్నవి. సోవియట్ రష్యా భారతదేశం రెండూ ఒకే గమ్యమును కలిగివున్నవి కాని దానిని స్థాపించే మార్గాలు భిన్నంగా వున్నవని శ్రీ రాధాకృష్ణన్ అన్నారు. అంతే కాదు, మనదేశంలోని కొందరు ప్రముఖుల వైఖరిని ఈ వాక్యాలలో చక్కగా నిమర్శించారు:

ప్రజాస్వామికము వర్ధిల్లవలెనని శ్రీ రాధాకృష్ణన్ అనలేదు. రష్యానియంతృత్వం ఆగమెరిగిన విషయం. ప్రజలద్వారా, ఆ దేశములో జరిగిన ముఖ్యమైనమార్పులను అయన పేర్కొన్నారు. '1917 లో అతిత వెనుకబడివుండిన ఆ దేశం నేడు ఒక ప్రబలమైన రాజ్యమైనది. సాంఘిక న్యాయం, దారిద్ర్యాన్ని, నిరక్షరాస్యతను తొలగించడం, సైంటిఫిక్ విద్య, సంపత్తి, సాధనములద్వారా ప్రజలజీవన ప్రమాణమును పెంచ

టం) పత్రికలో ... కోరుకున్నాడు. ... ప్రజాస్వామిక దేశాలను (అనగా రష్యా ...) బ్రిటన్ అమెరికాలు సహాయించవు అన్నారు మావ్. సహాయంచేస్తే ఋష్టమేనా?

అంతేగాక, మావ్ ప్రకటనలోని దేశం, విదేశీయ ఆక్రమణనిరోధకులు ఎవరు? దేశ ... బలగ్ బృందంఅనుకుందాం. విదేశీయులు బ్రిటన్ అమెరికాలుఅని స్పష్టంగా ప్రకటించనికారణం?

ప్రపంచ రాజకీయాలను, అందులోని పురోగామిశక్తులను చక్కగా అర్థం జేసుకున్నవాడు సర్ రాధాకృష్ణన్

సర్ సర్వేపల్లి రాధాకృష్ణవేదాంతిని మాస్కో రాయబారిగా నియమించారన్నవార్త ప్రజలకు అందినవెంటనే గుసగుసలు ఆరంభమైనవి. వేదాంతప్రచారంలో రాధాకృష్ణుడు నిపుణుడు; అయితే రాజకీయవ్యాపారంలో ప్రవేశం వుండ వద్దా? అని కొందరన్నారు. ఇండో-సోవియట్ బంధువర్గ సంఘమిత్ర ప్రఖ్యాతిగల్గిన శ్రీమతి విజయలక్ష్మి చేతగానిపని ఈ తాత్వికునివల్ల అవుతుందా? అని మరికొందరన్నారు. రాజకీయ వ్యాసంగం లో నెక్కిన మనిషి కాకపోయినప్పటికీ, ప్రపంచరాజకీయాలను అందులోని పురోగామి శక్తులను చక్కగా అర్థంచేసుకున్నవాడు రాధాకృష్ణన్.

ఇందుకు ప్రథమసాక్షి: 'కల్కి– లేక నాగరిక లోకపు భవిష్యత్తు.' ఈ చిన్న గ్రంథంలో ఆధునిక లోకరాజకీయాలను, అధునాతన ధ్యావగాంధీయమును, ప్రగతిశీల ప్రపంచ ధోరణిని రచయిత నిశితంగా విమర్శించినాడు. అదుపరి ఆయన అనేక ఉపన్యాసాలలో వర్గరహితమగు సమాజంలో గుర్తించాడు; దానిని రూపుమాపి, వర్గరహిత సమాజ స్థాపన మన ఆశయంగా వుండవలెనని కూడా ప్రకటించినాడు.

నేటి రష్యాను, మనదేశ పరిస్థితిని చక్కగా శ్రీ రాధాకృష్ణయ్య అవగాహన చేసుకున్నాడని కూడా జూలై 15 తేదిన బరోడా సభలో ఆయన గావించిన ఉపన్యాసం వల్లనే తెలుస్తున్నది. మన ప్రాచీన వైభవాన్ని పొగడి, వర్తమానమును విస్మరించి, భావికాలంలో లోకానికి జ్ఞానజ్యోతిని వెల్గించేది మనదేశమేనని చెప్పి, పాశ్చాత్య వ్యామోహామును తెగిట్టి, విజ్ఞాన భారతికి చాలా సేవ చేశామని పెద్దలు అనేకులు భావించడం

'సెయింట్ అగస్టిన్ క్రైస్తవతత్వం కావలసి వదేవన్నారు. కాని ఇప్పుడిప్పుడే కాదండి అని కూడా వెంటనేఅన్నాడు. అగస్టిన్ పంథాను అనుసరించి, సోషలిజం కావలసిందేగాని, ఇప్పుడిప్పుడే వద్దుఅని మనం చెప్పజాలము.' నేటి ఇండియా బాధానివారణమార్గం ఈయనకు తెలిసింది. ప్రజల ప్రయోజనంకొఱకు ఉత్పత్తిచేసి, మామూలుధోరణిలో తన కర్తవ్యవహారాన్ని పెంచుకొనే అవకాశం కాపిటలిజమునకు ఈ దేశములో ఈనాడులేదు. కాపిటలిజంభూజాపట్టగా మిగిలినరస్తా ఒకటే సోషలిజం. అందుకనే శ్రీ రాధాకృష్ణన్ అందరికిచెప్పినాడు; 'సామాన్య ప్రజలకు సమానఅవకాశాలు. ఆర్థిక, సామాజిక న్యాయంకలుగ జేస్తామని మనం ప్రకటిస్తున్నాం.

మనదేశంలో జరిగే కల్లోలానికి కారణము లున్నవి; అజ్ఞానాన్ని, దారిద్ర్యాన్ని, ప్రజల జీవితంలోని అంధకారాన్ని తొలగించి, వారి జీవనప్రమాణాన్ని ఎక్కువచేయవలెను; బ్రతుకు హాయిని వారికి కల్పించవలెను; బాధలు భరించలేక, తమకు ప్రభుత్వం శ్రద్ధగా, చిత్తశుద్ధితో సేవచేయుటంలేదని అసంతృప్తిచెంది. జనం అశాంతిని పొందినారు; అధికారంలో వున్నవారు ఈ సంగతిని గుర్తించవలెను. మనదేశంలో త్వరగా ఆర్థిక, సామాజిక విప్లవం రానందువల్ల విపరీతమైన అశాంతి వ్యాపించివున్నది. ప్రజలు దౌర్జన్య పద్ధతులను అవలంబించరు కాని మన పరిపాలన సమర్థంగా, నిర్దుష్టంగా లేనికారణం చేత, అపద్ధతులను వారు ఖండించి, అట్టివర్యలను ఎదుర్కొనే శక్తి లేని వారై వున్నారు.–

ఇక రష్యాను గురించి చెప్పవచ్చును. రోకటి పాటవలె అక్కడి నియంతృత్వమును ఖండించి

లోకాభి రామాయణం

★

చండి జగన్నాథం

...డమ రష్యా ఆశయములు!

★

చైనాలో మావ్ మహాశయుడు తాను రష్యాతోనే గట్టిగావుంటానని చెప్పినక్షణం, చంగ్ కై షేక్ బృందానికి పునర్జన్మ కలిగింది. అమెరికాలో వారికి మళ్ళీ పరపతికలిగింది. ఇదివరకు చంగ్ బృందానికి అమెరికాసహాయం అవసరమైనది. ఈనాడు చంగ్ బృందం సహాకారం అమెరికాకు అవసరమైనది.

మావ్ ఇటీవల కోమిన్ఫారం (యూరప్ లోని రష్యా మిత్రదేశాల కమ్యూనిస్టుపార్టీల

వ్యాపారాలు బ్రిటన్-అమెరికాలతో స్వార్థమైనా సాగిస్తుందని మావ్ అన్నాడు. రష్యా కూడా కొన్ని నరకులలో వ్యాపారం బ్రిటన్ అమెరికాలతో సాగిస్తున్నది. అందులో విశేషం ఏమీలేదు.

★

ఆస్ట్రేలియా సామ్రాజ్యం బ్రిటన్ పాలనలో అమెరికాప్రాబల్యానికి అవకాశంలో కొందరు గాని ... లోకాభి ... అమెరికాసైంటిస్టులకు బ్రిటిష్ సైంటిస్టులకు అనుమాన్ని చెప్పటానికి అమెరికాపార్లమెంటు అనుమతిస్తుంది.

★

రష్యా ఆటంబాంబు తయారుచేసే పరిశ్రమ లోకి వచ్చిందని తెలిపినట్లుగా ఆస్ట్రేలియా మకాంలోవున్న బ్రిటిష్ సైంటిస్టు మార్కస్

— కొరవ 12 వ పేజీలో.

మొలలు, లూటీలు, భగంధరాలకు
సాటిలేని మేటి వైద్యము

—★—

ఆపరేషన్ లేకనే బాగుచేయబడును

బొంబాయి – హైదరాబాద్ – కలకత్తా పత్రికాలలో వేనకువేలు వరిత్రులు.
మూలవ్యాధి అలక్ష్యంచేస్తే ఫిషర్ తర్వాత లూటీయ యేర్పడును – శ్రద్ధవహించుడు.

డాక్టర్ ధనంజయ నాయుడు,
128, ... – నెల్లూరు.

దేశసౌభాగ్యమును, ఔన్నత్యమును తెల్పు ఎలక్ట్రిసిటీ మనదేశంలో చాలతక్కువ ఈక్షామాన్ని సాధ్యమైనంత త్వరలో నిర్మూలించాలి ★

డాక్టర్. కె. ఎల్. రావు
డీజైన్ ఇంజనీరు.

చాలకాలం క్రిందట ఏదైనా పని కావాలంటే మనుష్యుడు తన బలము నుపయోగించి చేసేవాడు. తరువాత పెంపుడు జంతువులైన ఎద్దును, గుర్రములను కూడ ఉపయోగించేవాడు ఈ పరిస్థితులు ప్రపంచ మంతటను ఉండేవి. పాశ్చాత్య దేశాలలో యిప్పుడు ఏపని కావలసివచ్చినను యంత్రాల సహాయంతో చేస్తున్నారు. కాని మనదేశంలో మాత్రము పూర్వపు టలవాటు తప్పలేదు. ఏదైనా కార్య క్రమాలంటే మనదేశంలో మనుష్యులే పూనుకోవాలి. అమెరికాలో శ్రమ్యదుయంత్రాలు ఉపయోగింపబడతాయి. ఇంగ్లండులో ఎద్దు లేనే లేవు. అమెరికాలో గుర్రాలు అరుదవుతున్నాయి. అనుదిన యంత్రాలో నాగరికత హెచ్చు తున్నది. ఆహారాలుకూడ పెరిగిపోతూంది. నీటి అవసరములకు తీర్చుటకు కావలసిన వస్తువులు పెన్ని తయారు చేయుటకొరకు పెద్ద పెద్ద యంత్రాలు నిర్మించాలి. వాటిని నడుపుటకు చాల శక్తి కావాలి. ఈ కారణంవల్ల యంత్రశక్తి మానవశక్తిని త్రోసి రాజనడం తప్పని సరైంది.

ఎలక్ట్రిసిటీ రూపేణ ప్రతిచోటికి తీసుకొని పోవుటకు వీలగు శక్తిని కల్పించిన ఆధునిక శాస్త్రజ్ఞుడు చాల ప్రశంసనీయుడు. మన జీవితము అన్ని విధాల సుఖమయమును, ఉత్సాహవంతమును నుండాలంటే మనమందరము వీలైనంత ఎలక్ట్రిసిటీని అన్ని విధాల ఉపయోగించాలి. చూడండి, అమెరికాలో ఇల్లు వూడ్చుట, బట్టలుతుకుట, వంటచేయుట, నీరుకాచుట మొదలగు ఇంటి పనులన్నీ కూడా ఎలక్ట్రిసిటీ సహాయంతో చేస్తారు. పని చాల త్వరగా, పూర్తవుతుంది. పనిచేసేవానికి అలసట వుండదు. పని పరిశుభ్రంగా అవుతుంది. అందుకనే అమెరికా దేశాన్ని భూలోక స్వర్గంగా పరిగణిస్తారు అనవచ్చు.


ఏ దేశములోనైనా కామూహిని ప్రతిమనుష్యునకు ఉపయోగించుటకు గల ఎలక్ట్రిసిటీ, ఆదేశముయొక్క నాగరికతను తెలిపే పరిమాణమువలెనే తయారైంది. అమెరికాలో ప్రతి మనుష్యునకు 1,500 యూనిట్ల ఎలక్ట్రిసిటీ ఉంది. ఇంగ్లాండు ఇండులో సగము గలదు. మన దేశము కిదిలో నూరవవంతు మాత్రమే కలదు. దేశ సౌభాగ్యమును, దేశ ఔన్నత్యమును తెలుపు ఎలక్ట్రిసిటీ మనదేశంలో చాల తక్కువగానున్నది. ఈక్షామన్ని సాధ్య మైనంతత్వరలో నిర్మూలించాలి.

విద్యుత్తు ఉత్పత్తి

ఈ ఎలక్ట్రిసిటీని ఉత్పత్తిచేయు విధానాన్ని గురించి చెప్తాను. మన దేశంలో ఎంత ఉత్పత్తి టకు వ్యర్థముచేయ వీలులేదు.

రెండవ విధానంలో బొగ్గుకు బదులు నూనె వాడుతారు. నూనె గనులుగల కాలిఫోర్నియా మొదలగు ప్రదేశాల్లో నూనె నుపయోగించి ఎలక్ట్రిసిటీని తయారు చేయవచ్చును. కాని మన దేశంలో నూనె చాల తక్కువ. అందుచే నూనె నుపయోగించి ఎలక్ట్రిసిటీని తయారు చేయడం మన దేశంలో అసంభవము.

ఇక మూడవ విధానంలో నీటిశక్తి నుపయోగించి ఎలక్ట్రిసిటీని ఉత్పత్తి చేయుదురు. దీనిలో మరల రెండు రకములున్నవి. మొదటి విధానంలో ఎత్తయిన ప్రదేశంనుంచి పడుచున్న సహజమైన జలపాతముయొక్క నీటిశక్తి నుపయోగిం



చేయవచ్చునన్న విషయాన్ని కూడ పరిశీలిస్తాను. ఎలక్ట్రిసిటీని ఎన్నో విధాల తయారుచేయవచ్చు. మేఘాలనుంచి, నీటి తరంగాలనుంచి, పరమాణువును విభేదము చేయుటవలనను విద్యుచ్ఛక్తిని తయారు చేయవచ్చునో పరిశీలనలోనున్న ఈవిధానాలుకాక ముఖ్యముగా మూడు విధానాలవల్ల ఎలక్ట్రిసిటీని తయారు చేయవచ్చు. మొదటి విధానంలో బొగ్గు సహాయమున ఆవిరి నుత్పత్తిజేసి ఆవిరి శక్తివల్ల అయస్కాంత ప్రదేశంలోవున్న చక్రాన్ని తిప్పుటచేత ఎలక్ట్రిసిటీని ఉత్పత్తి చేయవచ్చు. మన దేశంలో బొగ్గు చాలతక్కువ. ఆ ఉన్న కొద్ది మాత్రము మేలురకమైన బొగ్గు. ఇది ఉక్కు మొదలగు పరిశ్రమలకు ఉపయోగపడేది. అందుచేత దానిని ఎలక్ట్రిసిటీని ఉత్పత్తి చేయు

స్తారు. రెండవ విధానంలో ప్రవాహముగ నదిమగా ఒకడాము కట్టి డాముకెనుక జలాశయము మేర్పరచి నీటి మట్టమును ఎక్కువ చేయుదురు. ఇట్లు చాల ఎత్తునవున్న నీటిని డాములోని గొట్టములద్వారా ప్రవాహ భూగర్భమునవున్న యంత్రములకు కొంపోయెదరు. ఈ విధంగా మానవకల్పితమైన జలపాతములోని నీటిశక్తి నుపయోగించికూడ ఎలక్ట్రిసిటీని తయారు చేయుదురు.

డుడుమా ప్రాజెక్టు

మాచ్ ఖండవద్ద నీటిలో మొదటి విధానము నవలంభించి ఎలక్ట్రిసిటీని తయారు చేయుచున్నారు. మచ్ ఖండ్ చాలచిన్నది. అది ఒక నదిలోనికి ప్రవహించి, చివరకు గోదావరిలో కలుస్తోంది. మచ్ ఖండ్ సముద్ర మట్టమునకు 2,700 అడుగుల ఎత్తునవున్నది. డుడుమా వద్ద ఈ నది 800 అడుగుల ఎత్తునుండి క్రింద పడుచున్నది. ఈ జలపాతములోని శక్తి వృథాయగుచున్నది. ఈ జలపాతములోని శక్తి నుపయోగించుటకు మద్రాసు ప్రభుత్వమువారు మచ్ ఖండ ప్రాజెక్టును ప్రారం

భించారు. నది కెద్దముగా కట్టకట్టి, గొట్టముల ద్వారా నీటిని నదీగర్భమందున్న యంత్రము లలోనికి కొంపోయెదరు. నీరు గొట్టములనుండి ఎక్కువ వేగముతో పెలుపలికి వచ్చి చక్రములను త్రిప్పి ఎలక్ట్రిసిటీని ఉత్పత్తి చేయును. ఈవిధంగా ఒక్క మచ్ ఖండ ప్రాజెక్టు వలన లక్ష యూనిట్ల ఎలక్ట్రిసిటీని వుత్పత్తి చేయవచ్చు. ప్రస్తుతము మన రాష్ట్రంలోవున్న ఎలక్ట్రిసిటీయొక్క పరిమితిని బట్టి లక్ష యూనిట్ల ఎలక్ట్రిసిటీ చాల గొప్పదనియే చెప్పవచ్చును.

ఊటీ కొండల్లో పైకారావద్దను, మైసూరులో శివసముద్రము వద్ద జలపాతము వలనను విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయుచున్నారు. బొంబాయిలో టాటా కంపెనీవారుకూడ జలపాతమువల్లనే విద్యుచ్ఛక్తిని తయారు చేయుచున్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో నైగారా జలపాతం వద్ద చాల ఎక్కువ విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయుచున్నారు. ఈ విధంగా విద్యుచ్ఛక్తిని తయారు చేయడం చాల తక్కువ వ్యయంతో కూడినపని. కాని జలపాతాలు ఎల్లచోట్ల దొరకవు. అందువల్ల రెండవ విధానంలో నీటిశక్తి నుపయోగించి విద్యుచ్ఛక్తిని తయారు చేయుచున్నారు.

విద్యుత్తు కొలత

జలపాతాలున్న చోట్ల నీటిని ఎత్తునుండి, యంత్రము వరకు గొట్టములద్వారా తీసుకొనిపోవడం చాల తేలికపని. ఈ విధంగా జలపాతము ఇంజనీర్లకు చాల సహాయకారియగును. జలపాతము ఎట్లుపయోగపడునది తెల్పుటకు ఒక చిన్న ఉదాహరణ చెప్తాను. ఒక ఇంటికప్పుమీద ఒక తొట్టిలో నీరునింపి గొట్టముద్వారా క్రిందికి పోవునట్లుచేసి ఆ గొట్టము చివర ఒక చక్రము పెట్టినచో నీటి వేగము వలన ఆ చక్రము గిర్రున తిరుగును. ఈ చక్రము తిరుగుటకు ఎత్తునుండి పడుచున్న నీటియొక్క శక్తియే కారణము. దీనికిని, జలపాతమునకు ఏమాత్రము భేదములేదు. నీటి శక్తిని నిరూపించటంలో రెండును ఒకటే ఈవిధంగా ఎత్తునుండిపడు నీటివలన ఏంత విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయవచ్చునని లెక్క వేయటం చాల తేలిక. సూక్ష్మంగా 'అ' ఘనపుటడుగులు

కొరవ 10 వ పేజీలో—

ఇదేనా అధికోత్పత్తికి దోహదం?

[ఒక్క ఒ దీపట్టా కొరకు తాలూకా వ్యవసాయాధికారిచుట్టూ ఎన్నిసార్లు తిరిగింది, అఖరుకు ఆ కాక్షనైన ! పట్టాగూడా యివ్వకుండా ఏవిధంగా తప్పించుకొన్నదీయుస్తే. యీ వ్యవసాయోద్యోగులకు అధికాహారోత్పత్తిపై ఎంతశ్రద్ధ వుండేది స్పష్టమౌతుంది. పై అధికార్లయినా యీ నిర్లక్ష్యాన్ని, అలసత్వాన్ని మాన్పించకపోతే పరిస్థితులువిషమిస్తాయి. ఆలోచిస్తారా? —సం జ రై]


నెల్లూరుతాలూకా డిమాన్‌స్ట్రేటరువారు బండిపట్టాలు 1 జత కొంటేను అయినవి 5 రోజులలో యిస్తాను అని తే 2—6—49 ది చెప్పి రమ్మన్నారు. అదేప్రకారంగానే యికను 4 రోజులుతాలి రమ్మన్నారు. అదేప్రకారంగానే వెరలంగానే తిరిగి 8 రోజులుతాలి రమ్మన్నారు. తిరిగా గూడాను యిప్పుడు తీయబడిలేదు వారం జూలైతాలి రమ్మన్నారు. అదేప్రకారంగానే ఆగష్టు గాకుండా పోవలెను జూలై మొదటివారంలో రమ్మన్నారు. అదేప్రకారం తే 8-7-49 ది నాగాను వచ్చిపోయినతర్వాత అయిపోయినవి ఇకను లేవు అన్నారు. నన్ను యిన్నిదఫాలు 16 మైళ్ల దూరమునుంచి తిప్పితికే యింతవిత్యభర్చు అయి వుండును అని అడుగగా నేను మీకు సంబాయిషీ చెప్పవలసిన అవసరంలేదు. అవసరమైతే మద్రాసుకు పోయి మంత్రులను అడగండి లేకపోతే పూరుకోండి అని చాల అమర్యాదగా మాట్లాడినారు. నేను సర్కారుకు రు 2500 లు శిస్తు చెల్లిస్తాను నాకు 7 పెద్దబండ్లు చెల్లింబండ్లు కలైరావున్నవి. 150 యకరములు మాగాణి సాగుచేస్తాము యీ విధముగా అధికార్లువారే సర్కారు ప్రోత్సాయించుట ధాన్యము యెట్లుపండించేలో అధికాహారోత్పత్తి యెట్లుజయగునో ప్రభుత్వమువారు ఇంత నుంచి పెద్దవ్యవసాయకుడనైన నన్ను డిమాన్‌స్ట్రేటరువారిని అమర్యాదను గమనించి నాకు వ్యవసాయము జరుగునట్లు బండిపట్టాలు యిప్పించవలెను.

యానాది రామచంద్రారెడ్డి.
వరకవిపూడి గ్రామం.
నెల్లూరు తా॥

కామినియా ఆయిలు [రిజిస్టర్డు]

శిరోజములకు - మెదడుకు - అద్భుతమైన శాస్త్రోక్తమగు తైలము.

తెంట్రుకలు రాలిపోవుటను నివారించును - తలను - మెదడును చల్లపరచి - వెంట్రుకల మెందల్పును గట్టిపరచును. శిరోజములకు అంద మును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తి పరచును—



ఓటో దిల్ బహార్ (రిజిస్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసులను ఆనందము నొందుడు.

సువాసన నొసగుటయందు అసమానఖ్యాతిని చిర కాలమునుండి గడించియున్న యీ వాసనద్రవ్యమును కొన్ని బొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలనెల్ల ఘుమఘుమ వాసనలతో నింపును

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGENTS:- Anglo-Indian Drug & Chemical Co., BOMBAY. 2

'అప్నాదేశ్' వ్యాపారదృష్టితోతీసిన చిత్రమేగాని ఏవిధం గానూ అభ్యుదయచిత్ర మనిపించుకోలేదు ★★★

చిత్రజగత్

★

'ఆమంచర్ల'

1947 ఆగస్టు 15 భారతదేశానికి పర్వదినం. భారత దాస్య చరిత్రలో తుది ఘట్టం, స్వతంత్ర భారత సంస్థాపనకు తొలి మెట్టు ఆనాటితో ప్రారంభమైంది. ఆనాటిలో దేశంలో ఎన్నో మార్పులొచ్చాయి. బ్రిటిషు ప్రభువులకు దాసానుదాసులై జోహారులర్పించిన పోలీసువారు గంగానదీ జలంతోటే మిక్కిలి స్వచ్ఛమైన, మిక్కిలి నిర్మలమైన, నిశ్చలమైన, నిశ్చింతమైన దేశభక్తులుగా ఒక్కసారే మారిపోయారు! దక్షిణ ప్రముఖుడు శాంతారాం, ఆనాటినుంచి ఖద్దరు టాల్సీ హైదరా, జవ్వాక్ జాకెట్. ఈవేషంతోటే దేశ, సంఘసేవ, సమాజసేవ ప్రజాసేవ, కళాసేవ, .. ఇత్యాది సేవలన్నీ ఆయనలో అంకురించి ఈనాడు 1949 లో మనం 'అప్నాదేశ్' చూస్తున్నాం. తమిళప్రజలకునూ తెలిపాలని, అరవంలో డబ్బింగ్ చేసి 'నమ్‌నాడు' పేరుతో తమిళనాడులో విడుదలచేసారు. తెలుగువారికి పాటలుంటేచాలునని సూర్యకుమారిచేత పాటలు పాడించి డబ్ చేశారు. ఈ పాటలలో ఒక్కమాటా తెలియకుండా ఉచ్చరింపబడటం వల్ల తెలుగులో వుండేబదులు హిందీలోవున్నా బాగుండునేమో అని కొందరన్నారు. కాని శాంతారాంకున్న కళాదృష్టి వారికెక్కడనుంచి వస్తుంది!

తెలుగు పాటలు వ్రాసిన కవివర్యుడు ఊటుకూరు వారట. వీరుచేపాడిన కొన్ని పదాలు తప్పిపడిపట్టుంది. కొత్తకొత్త మాంచి పదాలను ఏరికూర్చి ఎంత చక్కటిపాటలు వ్రాశారనుకున్నారు! ఊటుకూరువారు, ఆ పాటలలోని అమృతం పూట కాని పోయింటే "మోహిని" వాకేసి రావోయ్ బావా ఒక్కసారి వాకేసి, వాకేసి - అని పాడు కొంది. ఇలాటి అల్లిబిల్లి చిత్రాలు యెంతో బాగా వుంటాయో చూడండి!

అప్నాదేశ్ చూచిన కొందరు, - ఫొటో అంతగా బాగుండక పోయినా, టెక్నిక్ ఉత్తమ తరగతిలోవున్నదని. మొత్తంమీద పిక్చర్ బాగా లేదని అన్నారు.

బహుశా వాళ్లకు అర్థంగాలేదనుకుంటాను. శాంతారాం ఎప్పుడూ హైక్లాస్ టెక్నీషియన్ అప్నాదేశ్ అభ్యుదయ భావాలతోతీసిన ఉత్తమచిత్రమని అందరూ వ్రాస్తున్నారుగా!

అభ్యుదయ రచయితగా పేరుపొందిన అబ్బాస్ ఆటంబాంబులకేనా ఆదేశ్ కన్నడన్నాడు. అబ్బాస్ అభ్యుదయ వాదా? అసలు ఆయనకు తెలియనిది మనకేం తెలుసు!

సందేశ ప్రాంతీయ ఫిల్ముసెన్సరు "శాంతారాం దేశానికిచ్చిన గొప్ప సందేశమిది" ప్రకటించాడు. అసలు కథలోకి వద్దాం!

భారతదేశానికి స్వాతంత్ర్యంవచ్చింది, కాని దేశంలో బ్లాకుమార్కెట్, లంచగొండితనం వ్యాపించాయి. నిక్కచ్చిగా వ్యాపారులూ వారి వాత్రయించినిర్రిరి పరాన్నభుక్కులూ బాగు పడ్డారు. అటువంటివారు ఒక మిల్లుయజమానిదగ్గర మేనేజరు-(కేశవరావుగారు) అతని కుమారుడు సతీష్ (ఉమేష్‌శర్మ) దేశభక్తిపూరితుడైన ఒక పోలీస్‌యిన్‌స్పెక్టరు. బట్టలమిల్లు యజమాని (మన్మోహన్‌కృష్ణ) అతినిఅనుచరులూ బ్లాక్ మార్కెట్టులో డబ్బుసంపాయిస్తున్నారు. ఈ వ్యాపారమంతా పాతకాలం మోహిని అనే సంగీతాభ్యాసకురాలి పాటలు, కలిసివచ్చే ఇంటి ఆర్భాటం ...

రహస్యంగా బట్టలు మూటలు రవాణా చేయిస్తుంటుంది. అపరాధులను సతీష్ అటంకపరచి విఫలు చేయ్యాడు. అతడు మోహినిని సందేహించగా ఆమె ఒక సంగీత పాఠశాలలో వున్నానని జాలి గొలిపే కీతాలాపాలు పలుకుతుంది. అప్పటినుంచి వారిద్దరూ ఒకరినొకరు ప్రేమించుకోడంజరుగుతుంది. ప్రతిభ్యత్యతపాకలు పారి పోతాయి. దోషులను పట్టుకోవడంలో సతీష్ విఘ్నుడైనాడు.

లంచంతీసుకొన్న రైల్వేగుమాస్తా ఛాయపడి నిజం చెబుతాను. అపరాధిని పైన యెమవరని పట్టిన్నప్పా 8 గంటలకు రమ్మంటుంది సతీష్ను మోహిని. అంతలో, మిల్లుయజమాని అతనిఅనుచరులూ, లాయర్ చూపిన ఉపాయంతో నేరం సతీష్‌పై పెట్టారు. లంచం తీసుకొన్న నేరంతో సతీష న్యాయస్థానంలో విచారింపబడతాడు. సతీష్‌ను ప్రేమించిన మోహిని హృదయ పరివర్తనం కలిగి నిజం వెల్లడించింది. అసలుదొంగలు పట్టుబడ్డారు. ఏడుసంవత్సరాలనుంచి మూడు నెలలవరకూ బ్లాకు మార్కెట్టు వర్తకులకూ, లంచంతీసు కొన్న ఉద్యోగులకూ శిక్షలు విధింపబడ్డాయి. నిజం వెల్లడించిన మోహిని, నిజముగానిర్దోషియైన సతీష్ విడుదలయ్యారు.

ఇంత చక్కని డిటెక్టివ్ కథను అర్థంకాక కొందరు అప్నా అన్నారు. కుస్తీలు పొట్లాటలు ఎగరటం దుమకటం లేదనేగాని, ఇది "న్యూ మోడల్ డిటెక్టివ్ స్టోరీ" అని కొందరన్నారు. పిక్చరంతా శాంతారాంమైరక్షన అంటే ఏమిటో తెలియనివాళ్లు.

దేశంలో బ్లాకుమార్కెట్, లంచగొండితనం అరికట్టడానికి మంచిమార్గం చూపాడు శాంతారాం పోలీసువాళ్ళు సతీష్‌లా నడుచుకోవాలి. అంతా కలిసి దేశభక్తితో ప్రజాసేవచేయాలి. ఇదిగో మార్చింగ్ సాంగ్

"అప్నాదేశ్ అప్నాదేశ్ అప్నాదేశ్..."

మరోకథరాని వ్యక్తికి మందు ఇచ్చి భ్రష్టుం కట్టుకున్నాడు శాంతారాం! ఆంధ్రరాష్ట్రమనీ, తమిళనాడనీ, కంగదేశమనీ సంకుచిత రాష్ట్రవాదం తమంతోగం పట్టినట్టు పట్టింది దేశానికి. ముఖ్యంగా తెలుగువారికి ఈ తెగులు పోయేటట్టు లేదు. అందుకని శాంతారాం, సంకుచిత రాష్ట్రవాదాన్ని పరిహరించి, దేశమంతా ఒక్కటే, సరం మంది తెలుగువారు మద్రాసు రాష్ట్రంలో కొందరు, బొంబాయిలో కొందరు, తెలంగాణాలో కొందరు, మైసూరులో కొందరు, ఒరిస్సా పరిసరప్రాంతాలలో కొందరు, మధ్యపరగణాలలో పెద్దసంఖ్యలో అనేకచోట్ల వున్నారని గుర్తించాలి... సందర్భం వున్నా లేకపోయినా, ఏకత్వం పాడయినా సరే, నృత్యమేమైనా సరే ప్రదర్శించి ప్రతిభావంతుడనిపించుకొన్నాడు శాంతారాం. శాంతారాం యొక్క అఖండ దేశభక్తికి "జయ హిందనరా, జయ హిందనరా!"

భారతదేశంలో బ్లాకుమార్కెట్టు లేకపోయినా, లంచగొండి ఉద్యోగులు లేకుండా పోయినా, అప్నాదేశ్ చూచి వారు తెప్పరిల్లుకోకా మారిపోతారు. ఈ పైవాటి కష్టాలవల్ల బాధపడే

—కొరవ 8 వ పేజీలో

జమీన్‌దారీ రద్దు చట్టము

తెనుగులో అచ్చుగుచున్నది

★

మద్రాసు జమీన్‌దారీ రద్దుచట్టము రైతులకు విపులంగా అర్థమగునటుల మద్రాసు అడ్వొకేట్ శ్రీ ఆర్. వెంకటసుబ్బారావుగారి వ్యాఖ్యలతోటి తెలుగులో అచ్చగుచున్నది—

అచ్చు కాగానే త్వరలో వెలువడగలదు.

— జమీన్ రైతు — నెల్లూరు

జిల్లాలో యిదివరకు మూయబడ్డ పోలీస్ స్టేషన్లన్నిటినీ తిరుగా తెరవవలెను.

ప్రభుత్వానికి నెల్లూరుజిల్లా అధికార్ల, అనధికార్ల సంయుక్త సమావేశ సలహా

నెల్లూరుజిల్లాలో ఇదివరకు జిల్లాఅధికారులు, శాసనసభ్యులమధ్య జిల్లాలోని పరిపాలనా వ్యవహారాల్లో ముఖ్యమైనవిషయములు చర్చించుటకును, ప్రభుత్వమునకు సలహాలనిచ్చుటకు ఏర్పాటు చేయుటకు అదికారికముగా ఎప్పటికప్పుడు కలెక్టరు సమావేశములు జరుపుచుండిరి. కాని యిటీవల ఆ సమావేశములు ఆపుదలచేయబడినవి. తిరిగి వానిని పునరుద్ధరించుటను గూర్చి ఆలోచించుటకు కలెక్టరుగారి 12-7-49 న సమావేశము జరిపిరి. జిల్లాఅధికారులు శాసనసభ్యులుకొందరు హాజరైరి.

ప్రథమమున యిట్టి సమావేశములయొక్క అవసరమును వాటియొక్క ఉపయోగమును అధికారులు అందరు విషయములగూర్చి చాలసేపు చర్చజరిగినది.

ఇట్టి సమావేశములను 3 నెలలకొకసారి జరుపవలయుననియు యిందు జిల్లాఅధికారులు శాసనసభ్యులుమాత్రమే పాల్గొనవలయుననీ, అనధికారసభ్యులను చేర్చుకొనువిషయమునుగూర్చి ప్రభుత్వం నకువ్రాసి వారి అభిప్రాయము తెలిసినతర్వాత నిర్ణయించవచ్చునని తీర్మానించబడెను.

ఆగష్టు 15 వ తేదీ స్వాతంత్ర్య దినమును, భారతప్రభుత్వ ఆదేశాను సారముఅన్ని పోలీసు స్టేషన్లలో ప్రజలు ఉత్సవముగా జరుపవలెనని అన్ని ఆఫీసులలోను, స్కూళ్లలోను పతాకోత్సవము జరుగునట్లును అన్ని చోట్లయందును వెట్టునాటు కలయుననీ, ఆవారము 'వెట్టునాటువారము' గా పరిగణించబడవలెననియు ఇది స్వాతంత్ర్య దినపుత్సవములో ఒక ముఖ్యభాగముగా నుండవలెననియు, అందులకు తగుప్రచారము జరుపవలెననియు తీర్మానముచేయడమైనది.

ఆహారపదార్థములు ఎక్కువ పండించు విషయము చర్చించబడినది. ప్రస్తుతము సాగుబడి లేని రైతువారీ భూములు, డిప్యూటీకలెక్టరు శాసనసభ్యులలోకూడ ఒకరితోచేసి ఒక నెలలోపల సాగుచేయుటకు ఏర్పాటుచేయుటవిషయము, అవి సాగుబడికి తగునట్లు చేయవలెననియు, అదిగాక జమీనుదారీల లోని చెరువుల బాగుచేయుట ప్రభుత్వం నకవలయును, ఎస్టేటులలో సాగుకానివి ... 1½ ...

రంభా ప్రారంభించవలెననియు తీర్మానించబడినది.

మ్యునిసిపాలిటీలోను, పెద్దపంచాయితీలలోను భూములకు ఎ వి వు ను తెయారుచేయించవలెనని తీర్మానించినారు.

ఫారెస్టుడిపార్టుమెంటు వేసవిలో కట్టెలకొఱకు జిల్లాలో కదుకట్టలను యిసుకప్రాంతములలో వృద్ధి చేయుచున్నారు అదిలాభకరముగావుండుటలేదు. రెవిన్యూశాఖవారికి మార్చించి సాగుబడికి లాయఖుగా ఏర్పాటుచేయించవలెనని ప్రభుత్వానికి సిఫారసు చేయుటకు తీర్మానించబడెను.

జిల్లాలోని యిదివరకు మూయబడిన పోలీసు స్టేషనులన్నిటిని తిరిగితెరిచేఏర్పాటుచేయవలెనని తిగా ప్రభుత్వమును కోరడమైనది.

జిల్లాలోని కమ్యూనిస్టుచర్యలు, యితరవిషయములు చర్చించినపిమ్మట సభ ముగిసినది.

—మా ప్ర. వి.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టర్ పిల్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,

11, దక్షిణమాడవీధి — మైలాపూరు — మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల — తూర్పువీధి.

తిరుమలాపల్లి బ్రాంచి: 15, పుగళ్ తులసెట్టివీధి — తెప్పకుళం. P.O.

— అన్ని మందులషాపులలోను దొరుకును —

కాకర్ల నాగాక్షయ్యగారి పక్షవాతనివారణిడిపో!

మా "భువనేశ్వరిగుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, కీళ్లవాతం, నరాలు తిమ్మిర్లు తీరుతాయి గ్యారంటీగ కుదుర్చును. మా ఫొటో ట్రేడ్‌మార్కుగల మాత్రములే వాడుడు. వ్యాధి వివరము తెలుపుడు - యింతకుమించిన ప్రసంగములో లేదు—

8 తులాలకు ఔషధము రు 7-0-0 లు ★ ప్యాకింగ్‌పోస్టేజి వేరు.

"ఆయుర్వేదకళ" - "వైద్యవిశారద" కాకర్ల వెంకయ్యనాయుడు

పక్షవాతచికిత్సాలయము (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనర్ - 222, ... - ...

గుంటూరు ★ ★ ★

గుండ్లకమ్మ రాజకీయాలు

★ ★ ★ రాజకీయజ్ఞుడు

జిల్లాబోర్డు ఎన్నికల తేదీలు యిప్పటివరకు ప్రభుత్వం ప్రకటించలేదు. గుంటూరుజిల్లాలో కాంగ్రెసు సెలక్షన్ కార్యకలాపం ప్రారంభం కాలేదు. అన్ని జిల్లాలలోను సెలక్షన్ బోర్డులను ఎన్నుకొని కార్యకలాపాలు మొదలెట్టారు. పశ్చిమగోదావరికూడ 26 తేది సర్వసభ్య సమావేశం జరుపబోతున్నది. మన జిల్లాబోర్డుకు మాత్రం సెలక్షన్స్ ఢిల్లీలో చేయబడుతున్నట్లున్నాయి. ఇరు బృందాలవారు ఢిల్లీ చేరారు. మా జిల్లావాయకుడు రాజుగారి పై క్రమశిక్షణచర్య తీసివేస్తూ యిచ్చిన పట్టాభిగారి తీర్పుపైన రాష్ట్రకాంగ్రెసు అప్పీలు; గుంటూరుజిల్లా ట్రిబ్యునల్ రద్దు, సెలక్షన్ కమిటీ వ్యవహారం, అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గపు చర్చనీయాంశాలు. "ఓ గుణవతీ! గుంటూరు సీమా!! ఎన్ని కోమలు నోచావమ్మ!

* * *

గుంటూరులో 15 వ తేది కాంగ్రెసు సేవకుల సభజరిగింది. ఆసభకు కోరణువారు అధ్యక్షత వహించారు. సమావేశకర్తలు మంత్రిద్వర్గ వ్యతిరేక పక్షనాయకులు రాజయ్య, నడింపల్లి, లక్ష్మీనారాయణలు గోవిందరావుగారి పురాకుపాక నిండింది. 200 మందిదాక హాజరయ్యారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు యీసమావేశం కర్తిను దివ్యధ్వనైనదని పత్రికలోప్రకటించారు. అయినా 200మందిరావడం అందులో 70 లేక 80 మంది జిల్లా కాంగ్రెసు సభ్యులు. 7, 8 తాలూకా కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులుండడం జరిగింది. జిల్లా కాంగ్రెసు కార్యవర్గం, సెలక్షన్‌బోర్డు పరిత్యేకంగా ఎన్నుకోవడం అవసరంలేదని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తీర్మానించారు. ఈ తీర్మానం ప్రకారం జిల్లా కాంగ్రెసు కార్యవర్గం సెలక్షన్‌బోర్డు సభ్యులను ఎన్నుకొనుటకు ఒక సబ్‌కమిటీని నియమించారు. ఈ సబ్‌కమిటీ సభ్యులు ఎవరో యింకా తెలియలేదు. ఈ సబ్‌కమిటీ ఎన్నుకొనే సెలక్షన్‌బోర్డు సభ్యులు ఎవరో ఎవరికీ తెలియ

పల్లెటూళ్లు

దామరమడుగు

హిందువుల దేవాలయాలలోకి హరిజనులను ప్రవేశించగావాలగాని, మాదిగలపేటలో మాలలు, మాలలపేటలో మాదిగలు పోవడానికి అర్హతలు లేవు! ఎంత పరువుగా వున్నదండీ!! ఈ సంపదలోని తత్వాన్ని పురస్కరించుకొనే, కొందరు అభ్యుదయ (?) వ్యక్తుల ప్రోత్సాహంతో గ్రామంలోనికి వచ్చుటకు కొందరు ప్రభుత్వ కోరుకున్నా. కొండా రఘురామిరెడ్డిగారు తోటలోనుండి రహదారి యిచ్చిందనుకోకుండుట మాదిగలు అడ్డగించినారు, కొలిచ్చు రహదారిని ఆలోచన కొట్టివేయడం జరిగిందనుకోండి! అయితే, వ్యక్తులమధ్యనున్న భేదాభిప్రాయాలతో మాదిగలను ప్రవర్తించే రఘురామిరెడ్డిగారికి వ్యక్తిగతంగా దుఃఖం కలిగింది. మాదిగలా మాలలా పరస్పరంగా వివాదపడుతుంటే, సవర్ణులతో సమాన హక్కులెంటూ ఎట్లా కోరగలరు? —ఒక రైతు.

* * *

"యువజన" స్వీకరించాం. బాగుందిగాని, గ్రామస్థులందరికీ వార్తలు, యితరవిషయాలు అందజేయుటకు, కేవలం 'గోడపత్రిక' ప్రారంభిస్తే వుపయోగకరంగా వుంటుందని మా అభిప్రాయం. ఉత్సాహవంతులగు యీయువకులు దానికి ప్రయత్నిస్తారా? సం. జ. రై.

చిలకపాడు, భట్లమాచవరం

14 తేది యీ రెండు గ్రామాలలో సభలు జరిగాయి. పులికొండ ప్రాజెక్టును వెంటనే నిర్మించవలసిందిగా కోరుతూ, వివరాలతో కృషి చేయుటకు ఒక కమిటీనికూడా వేశారు. పులికొండ ప్రాజెక్టువల్ల నెల్లూరు జిల్లాలోని ఆకలి అవసరంలేదని, దానికిగూడా యీనీరే సరిపోతుందని, అందువల్ల పులికొండ నిర్మించవలెనని శ్రీ తామనేని వెంకటసుబ్బయ్యగారు ఉపన్యసించిరి. —ఒ. వి.

రామాయపట్నం

11 తేదీ పంచాయితీబోర్డువారు గ్రంథాలయాన్ని స్థాపించిరి. ఈ విషయంలో అధ్యక్షుల కృషి ప్రశంసనీయం. —వి. వెంకటకృష్ణయ్య

ఆత్మకూరు

12 తేది ప్రొద్దుటూరుబస్ (M D.L. 878) లో 18 మంది ఆత్మకూరుకు టిక్కెట్ తీసుకోగా, ఆత్మకూరుకు 2 మైళ్లదూరంలో నెల్లూరు పాలెంవద్ద దింపి ఆది ఎన్‌స్టాండని చెప్పారని, ఆదవాళ్లు హామీతో రెండుమైళ్లు నడవవలసివచ్చిందని, యీవిషయం పోలీసుకు రిపోర్టు చేశాంగాని వారు చర్యతీసుకోంటారని నమ్మకం లేనందున కలెక్టరుగార్ని విచారిస్తారని నమ్ముతున్నామని వార్త వ్రాశారు. బాగానేవుందిగాని, దానిక్రింద చేవ్రాలుకూడ చేవ్రాలులేని చీటీ, వచ్చినమనిషితో పరువేమని తెలియదా?

చీమకుర్తి

దేశోద్ధారక యువజన కాంగ్రెసువార్షికోత్సవం శ్రీ ఆవులూరి రంగనాయకులు గారధ్యక్షతన జరిగింది. శ్రీ ప్రకాశకోటయ్యగారు సభను ప్రారంభించిరి. శ్రీ అక్కల కోటయ్యగారు యువకులకు కర్తవ్యమును గూర్చి ప్రబోధించిరి. శ్రీ జట్టి యల్లమంద గారు స్వాగతపత్రమును సమర్పించిరి. అనంతరం శ్రీ తోటకొండ రాఘవులగారికి సన్మానం జరుపబడెను. ఆటలపోటీలలో గెలుపొందినవారికి బహుమతులుపంచిరి. — చే. యు. సం.

ఏదైనా వార్త పంపేటప్పుడు, వార్తక్రింద వ్రాసినవారు చేవ్రాలు చేయండి యువకుల్లారా!

చెల్లాయపాలెం

గుడ్లు పెట్టక, అధికంగా బలిసిపోయి, చనిపోయిన ఒక కోడిని కోయగా లోపల సుమారు కారంగల పిండంకనుపించింది. సృష్టివైపరీత్యం చూడండి! —రామచంద్రయ్య

కోదాక

ప్రకాశమండల పీటి హరిజన సమావేశం 16 తేదీ శ్రీ యం. పట్టాభిరామిరెడ్డిగా రధ్యక్షతన జరిగింది. రైతుల దుర్భరస్థితులను, ఈ ప్రాజెక్టు అవసరాన్ని గూర్చి వెంకటసుబ్బయ్య, వెంకటప్పనాయుడులు ప్రసంగించిరి. ఈ ప్రాజెక్టును వెంటనే నిర్మించాలని, నెల్లూరు థర్మల్ స్టేషన్ విద్యుచ్ఛక్తిని యీప్రాంతంలో వ్యవసాయానికి ఇవ్వాలని కోరుతూ తీర్మానించారు. —ఓ. వి.

సూరెండ్ల

గ్రామకాంగ్రెస్ సమావేశం గత 20 తేదీ యలమర్తి వెంకయ్యగారి అధ్యక్షతన జరిగింది. సమితిపాలు గ్రామ రైతుకాంగ్రెస్ కార్యదర్శి వుల్లగంటి అదినారాయణగారి అకాలమరణానికి సంతాపాన్ని తెలియచేస్తూ, రైతాంగ సమస్యల రాజీపాఠకారణంగా ఏర్పడ్డ భూములకు రావూరు సీతారామయ్యగారినికో అప్పుచేసుకొంటూ, బావుల బడ్డీ పెట్టుభూములలో త్రవ్వించుకొనువారికే యివ్వవలెనని తీర్మానించారు. —ఓ. వి.

వెంకటగిరి

వెంకటగిరి గుడ్డివాడలకు సరిపోయినట్లే చేరింది ఆ హైస్కూలుగూడా. 153 గ్రామాలకు కలిసి వుండేది యీ ఒక్క హైస్కూలైతే, చదువుకొనుటకు ముందుకొచ్చినవారికికూడా చోటు లేదు పొమ్మంటున్నారు ఆ అధికార్లు. రెండవ ఫారం చదువుకు రెండుమండలమునుండి దరఖాస్తులు పెడితే, రెండకఫారానికి యిచ్చుట తావులేదన్నారు. చిన్నపిల్లలను పరాయిచోటుకు పంపడానికి వీలుంటుందా? అవిధంగా పంపడానికి అందరికీ శక్తివుంటుందా? ఈవిధంగాఅయితే మన కాంగ్రెస్ ప్రభుత్వాల "అవిద్యపై యుద్ధం" విజయవంతమైనట్లే! అధికార్లు తగుచర్య తీసుకోగోరడ.

—రామకృష్ణయ్య,
జిల్లాకాంగ్రెసుసభ్యుడు.

ఆరవల్లి (ప. గోదావరి)

గ్రామంలో హాస్పిటల్ను తెరచుటకు జిల్లా బోర్డు 21—9—46 న ప్యాన్ చేసి, 1—1—47 నుండి డాక్టర్ అలపాటి సుబ్బారావుగారిని వేశారు. కాని ఆయనరాలేదు, బోర్డు వేరొకర్ని నియమించలేదు. పై అధికార్లకు తెల్పుకున్నా ఏమీ కదలిక లేదు. ఈ గ్రామం చుట్టుప్రక్క చాలా గ్రామాలకు కూడలి. కనీస వైద్యవసతిగూడాలేక ప్రజలు చాలాబాధలు పడుచున్నారు. కాన ఈప్రభుత్వమైనా వెంటనే హాస్పిటల్ను తెరచునట్లుఫుల్‌గ్ర్వు చేయవలసిందిగా కోరుచున్నాను.

—పత్తి సత్యనారాయణ రెడ్డి.
—కోరవ 8 వ పేజీలో

రావూరు హైస్కూలు హరిజన హాస్టల్ ప్రారంభోత్సవం

— o —

రావూరు హైస్కూలు హరిజనవిద్యార్థులకు హాస్టలు ప్రారంభోత్సవము నెల్లూరుజిల్లా (కలెక్టరు) బోర్డు స్పెషల్ ఆఫీసరు శ్రీ ఆర్. యస్. మలయప్పన్ గారు 15 తేది జరిపిరి. తాలూకాలోని అన్నివర్గములవారు, వెంకటగిరి, గూడూరు తాలూకాలలోని ప్రముఖులు విచ్చేసిరి. ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ బొల్లు చెంచునరసింహం శెట్టిగారు స్వాగతమిచ్చిరి. వెంకటగిరి శ్రీమతి కోబాక రుక్మిణమ్మగారు హాస్టలు భవనమున జాతీయపతాకమును స్థాపించిరి.

ప్రార్థనానంతరము ఆహ్వానసంఘాధ్యక్షుడు "ఈరాష్ట్రిమున విద్యలో ద్రవిడజిల్లాలకు ఆంధ్ర ప్రాంతమును పోల్చిన ఎట్లు తేడాకనుపించుచున్నదో అట్లే యీమండలమున మెట్టతాలూకాలను, డెల్టాతాలూకాలతో పోల్చిన అట్టి వ్యత్యాసమే అనుభవించుచున్నాము. ప్రభుత్వమునకు వచ్చు ఆదాయములో రావూరుతాలూకా డెల్టా తాలూకాలకు ఏమాత్రము తీసిపోదు. మైకా గనులు, అడవులువలన యీవరకుబడి కొరడుచున్నది. కాని విద్య, వైద్యము, రాకపోక వసతులు (రోడ్లు) లేక వెనుకబడియున్నది. ఒక్క హరిజనులకేకాక, వెనుకబడిన అన్ని జాతులకు ప్రోత్సాహమివ్వవలెను. విద్యలో హరిజనులకిచ్చు వసతులు యితరజాతులకు కల్పించవలెన"నిరి.

శ్రీ యేలూరు యీశ్వరయ్యనాయుడు కమిటీ తరపున స్పెషల్ ఆఫీసరువారికి వినతిపత్రము సమర్పించిరి. పాఠశాలవిద్యార్థులు పుస్తకభాండాగారము, పురిటి పతనమందిరము కొరకును నెలియచ్చిరి. తదుపరి జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరు మలయప్పన్ "మీరిచ్చిన వినతిపత్రములు వాస్తవమును మరింత ఎక్కువచేయుచున్నవి. విద్యలో యీతాలూకా పూర్తిగా వెనుకబడియున్నదని నేను పూర్తిగ గుర్తించితిని. ఇట్టి ప్రాంతాల లోటును తీర్చుటయే ప్రభుత్వపు సంకల్పము. మీ సహకారము వాంఛనీయము. హైస్కూలులేని పెద్దతాలూకాలలో నదేమొదటిది. సైదాపురంలో మిడిల్‌స్కూలు స్థాపించబడెను. మీరు కోరినట్లు వుదారముమారిన రాబోవు సంవత్సరమున పాదలకూరులో మాధ్యమికపాఠశాల ఏర్పడగలదు. బాలురకు చవుకభోజనవసతులు కల్పనది, పల్లెప్రాంతీయులు పాఠశాలల్లో ప్రవేశించలేరు. మరియు ప్రతిపల్లెకు ప్రారంభవిద్య పాఠశాల వుండితీరవలెను. ఉండేపాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య హీనము. పల్లెలలో పూర్తి ప్రబోధము జరగాలి. ప్రతిగ్రామపాఠశాలకు కమిటీఏర్పడవలెను. కమిటీవారు భవననిర్మాణములు, వ్యాయామ స్థలములు నిర్మించేయత్నములు, తల్లిదండ్రులను ప్రోత్సహించి పిల్లలను పాఠశాలల్లో చేర్చేయత్నము చేయవలెను. గ్రామాధికార్లకు వంశపారంపర్య హక్కుయట్లో, ఉపాధ్యాయులకు అట్టి హక్కు ముఖ్యము. ఇది పూర్వకాలపు ఆచారం. హాస్టలు ప్రస్తుతము హరిజనులకేగాని, జరుగుకాలమున, అన్ని తరగతుల పేదవిద్యార్థులకు ప్రవేశముండును. మీరు అనాథశిశుశరణాలయముల స్థాపనకు కృషి చేయవలెను. హరిజనులు హిందూసంఘంలో అంటరానివారై, వెనుకబడియుండుటచే, సంఘములో సమానత్వము యిచ్చుటకు ప్రభుత్వముకృషిజరుపుచున్నది. హరిజనులు, గ్రామ సముదాయములోనే అన్ని వర్గాలతో కలిసి నివసించేఏర్పాట్లు ప్రభుత్వం ఆలోచనలోనున్నది. జిల్లాబోర్డుకు ఆర్థిక లోటు మెండు. ప్రభుత్వము పూర్తి భారము మోయలేదు, ధనికవర్గము ఉదారముమాపి ముందుకురావాలి. పాఠశాలకమిటీవారు అనుకున్న పనిని సాంతముగానే చేయుచున్నందుకు సంతోషిస్తాను. కమిటీ వర్గము, ధనికులను, మైకావ్యాపారులను అర్థించాలి. మీలో సహకారానికి మా సబ్‌కలెక్టరువారు సిద్ధమౌతారుఅని ప్రోత్సాహపరుస్తూ ఉపన్యసించిరి—

సబ్‌కలెక్టరు రాజారాంగారు యీ విషయంలో తనసహాయం ఎంతైనా వుండగలదని హామీ యిచ్చిరి. వాకాడువారి కొల్పూరిరెడ్డి హెడ్మాస్టర్ ప్రభృతు లుపన్యసించిరి. శ్రీ తంబిశెట్టి వెంకటసుబ్బయ్యగారు, మరొక పురాణి భవనములు కట్టి యిచ్చుటకు వాగ్దానమిచ్చిరి. వచ్చిన పెద్దలు హరిజన బాలురతో సహపంక్తి విందు ఆరగించిరి. —ఓ. వి.

నెల్లూరు ఉత్తర ప్రాంతానికొక కాలేజి పెట్టే ప్రయత్నం చేయండి

ఉలవపాడు మిడిలిస్కూలును ప్రారంభిస్తూ శ్రీ డి. యస్. రెడ్డిగారి సలహా

కందుకూరు తాలూకా వులవపాడులో 19—7—49 తేదిన జిల్లా బోర్డు మిడిలిస్కూలును రాష్ట్ర విద్యాధికారి శ్రీ డి. యస్. రెడ్డిగారు ప్రారంభించిరి. ప్రారంభోత్సవ సభకు కలెక్టరు శ్రీ ఆర్. యస్. మలయప్పన్ అధ్యక్షత వహించిరి.

ఈ ప్రారంభోత్సవానికి జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి; కందుకూరు డివిజన్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ బత్తెన పెరుమాళ్ల నాయుడు, తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి, శ్రీ పానికొమ్ము మాలకొండారెడ్డి, శ్రీ అప్పయ్య నాయుడు ప్రభృతి అనధికారగణం; ఆర్. డి. ఓ. డి. యస్. పి., డిప్యూటి. యస్. పి., డి. ఇ. ఒ., మంగపతినాయుడు అదిగాగల అధికారవర్గం హాజరయిరి.

ఈస్కూలుకు వులవపాడు గ్రామస్థుల తరఫున 15 వేల రూపాయలు డిపాజిట్ చేసిరి.

ప్రారంభకులు శ్రీ డి. యస్. రెడ్డిగారు మాట్లాడుతూ విద్యావిషయంలో నెల్లూరుజిల్లా చాలా వెనుకబడియున్నదని ఆకొరత తీరుటలో శ్రీ దేవులపల్లి కృష్ణారెడ్డిగారు కొంత తోడ్పడ్డారని, నెల్లూరు వుత్తర ప్రాంతమునకొక కాలేజిని పెట్టుటకు ప్రయత్నం చేయవలెనని. సదరు కాలేజీ వులవపాడులో పెట్టుటకు శ్రీ దేవులపల్లి వెంకటకృష్ణారెడ్డిగారే పూనుకోవలెనని, దానికితగిన సహాయం తాసుచేసెదనని మాటయిస్తూ మిడిలిస్కూలును ప్రారంభించిరి.

సభలో ఏ. సి; పానికొమ్ము, బత్తెన పెరుమాళ్లనాయుడు, నాయని నరసింహారావు మున్నగు పెద్దలంతా వుపన్యసించిరి.

అతిథుల కందరకు శ్రీ వెంకటకృష్ణారెడ్డిగారు ఆహార, వుపాహారాలతో సత్కరించిరి.

— మా. వి.

పాఠకులకు

ప్రింటింగుమిషన్ చెడిపోయినందున 'జమీన్ రైతు' ప్రచురణ కావడంలో ఒక రోజు విలంబన జరిగింది. పాఠకులు యీ ఆలస్యానికి మన్నిస్తారని కోరిక.

—మేనేజరు.

గమనిక:

"జమీన్ రైతు"లో ప్రకటింపబడే వ్యాసములలోని రచయితల అభిప్రాయములు, పత్రికాభిప్రాయములు కావని గమనించేది.

—సంపాదకుడు.

జమీన్ రైతు

విరోధి ఆషాఢ బహుళ ద్వాదశి
22–7–1949 : : శుక్రవారం

కాంగ్రెస్

బొంబాయి ఎలక్షనులో స్వతంత్ర అభ్యర్థి కంటే తక్కువ ఓట్లు వచ్చి ఓడిపోవడం, నిన్న మొన్న కలకత్తాలో కొన్నివేల అత్యధిక ఓట్లతో కాంగ్రెస్‌ప్రత్యర్థి గెల్వడం - యీ రెండు సంఘటనలతో కాంగ్రెస్‌వర్గాలలో తీవ్రసంచలనం చెలరేగింది.

బొంబాయిలోటుమునిసిపాలిటీ బాధ్యతగల ఒక కాంగ్రెస్ పెద్ద వ్యాఖ్యానిస్తూ "కాంగ్రెసుప్రతిష్ఠ మంట గలిసింది"అంటూ "అవిధంగా కావలసిందేలే" అని గూడా విమర్శించాడట. అంటే కాంగ్రెసువాదులలోనే అంతటి అసంతృప్తి ఏర్పడిన దన్నమాట. కాని యీ ఘోరపరాజయాలతో కాంగ్రెసువాదుల మత్తు కొంతకుకొంత వదలిందనేచెప్పవచ్చు. దాని పర్యవసానమే దేశ నలుదిక్కులనుండి, కాంగ్రెసును పునీతం చేయండి, కాంగ్రెసును శక్తివంతంచేయండి, కాంగ్రెసును పూర్వపు వున్నతస్థితికితీసుకరాండి అనేవిజ్ఞప్తులూ, ప్రకటనలూ, ప్రచారమున్నూ కాంగ్రెసువాదులలో - కాదు నాయకులలోని యీ కనువిప్పు, ఆత్మపరిశీలన ఒక విధంగా శుభసూచకమైనా, కాంగ్రెస్ కార్యవర్గము యిప్పటికైనా కాంగ్రెస్‌లోని అవినీతిపరులను నిర్దాక్షిణ్యంగా ఏరిపారవేసి, కాంగ్రెసును ప్రజలకు సన్నిహితంచేస్తూ, ప్రజాభిమానము కనీసం చెవినైనాపెట్టిలే, కాంగ్రెసుపై ప్రజలకు నేడున్న అసంతృప్తి కొంతవరకైనా తొలగిపోతుంది.

65 సంవత్సరాల సుదీర్ఘ జీవితంలో భారత జాతీయ కాంగ్రెస్ నేడు ఎదుర్కొంటున్న విషమ, విపరీత, విపత్కర పరిస్థితిని ఏనాడూ ఎదుర్కొనలేదు. ఆదర్శాలలో విభిన్నదృక్పథాలున్నా, స్వాతంత్ర్య సంపాదననే ఏకైక ఆశయాన్ని దృష్టిలో పెట్టుకొని పోరాడిన శక్తులన్నిటిని కాంగ్రెస్ మహాసంస్థ తనలో విలీనంచేసుకొన్నది. కానీ క్రమశిక్షణకు వ్యతిరేకంగా వెడలినవారియెడ కనికరంచూపిన సందర్భం వెతికినా కనపడదు. విప్లవ మూర్తి సుభాష్ చంద్రబోస్ కాంగ్రెస్‌ను నిర్బంధంగా వదలిపెట్టిపోయేపరిస్థితులు కల్పించ బడలేదా? హైకమాండును ధిక్కరించిన సి.పి. ప్రధాని ఖరే గతి ఏమైంది? బొంబాయి రాష్ట్రంలో కాంగ్రెస్ మూలపురుషుడు కే. యఫ్. నారిమన్ స్థితి మనకు తెలియంది కాదుగదా! పూర్వం క్రమశిక్షణకు వ్యతిరేకంగా వర్తించిన వ్యక్తులకు కాంగ్రెస్ అధికేతలవద్దనేరిపై యింత కఠినంగా చర్య బుచ్చుకున్నపుడు యీనాడు కాంగ్రెస్‌ను పతనావస్థనుండి రక్షించుటకైనా యింకా కఠినంగా వ్యవహరించవలసిన అవసరం ఎంతైనా వున్నదనేది నిర్వివాదం.

కాంగ్రెస్ యింతత్వరగా ప్రజాభిమానానికి దూరం కావడానికి కారణమేమి? అన్ని ఇతర కారణాలతోపాటు ప్రజాసేవవిస్మరించి, ప్రభుత్వంలోవుండడమేతమకర్తవ్యంగా బాధ్యతగా పెట్టుకోడం - అధికార లాభాలకొరకు ఒకరికొకరు కీచులాడుకోడం - పరిపాలనలోని అవకతవకలు, అవినీతి, బంధుపక్షపాతం యివన్నీ పెరిగిపోవడమే కారణాలు. 1930, 1942 విప్లవదినాల్లలో కాంగ్రెస్‌వాదులలో కనుపించిన సేవాసక్తి, స్వార్థత్యాగం, దేశచరిత్రలో అత్యంత విపత్కరకాలమైన 1947–49 లో కానరాకపోవడానికి కారణమేమి? ప్రజల విన్నపాలను, కోరికలను పెడచెవినిపెట్టడంతో ప్రజలకు మహోజ్వల చరిత్రగల కాంగ్రెస్‌పై యింతత్వరగా విశ్వాసంపోవడానికి కారణమైంది.

కాంగ్రెసు ప్రతికాలంలో యీ పరిస్థితిని సంపూర్ణంగా మార్పు చెయ్యాలి. కాంగ్రెస్‌కు నూత్న జవసత్వాలు కలుగచెయ్యాలి. దానికి మార్గం కాంగ్రెస్‌లోని అభివృద్ధి నిరోధకులను నిర్మొగమాటంగా, నిర్దాక్షిణ్యంగా తీసివెయ్యడం, కాంగ్రెస్ అసెంబ్లీపార్టీలలోవుండే విభేదాలను సత్వరం పరిష్కరించి, అన్ని వర్గాలను ఏకంజేసి, సమష్టికృషిమూలంగ ప్రభుత్వాలద్వారా ప్రజలకుకొంతమేలుజేసి-భావిలో కాంగ్రెస్‌పైవారికి కొంత ఆకర్షక్తించాలె. దీనికి ఒక్క హైకమాండే ఏమిచెయ్యలేదు. కాంగ్రెస్‌ను పునీతంజేసే భారం కొంత దానిపైవున్నా, తాము పునీతులై, ఆ సంస్థను పవిత్రం చేయవలసినబాధ్యత ఎక్కువగా కాంగ్రెస్ ప్రాథమిక సభ్యులనుండిప్రారంభం కావాలె-ఆనాడుగాని కాంగ్రెస్ ప్రజా విశ్వాసాన్ని చూరగొనడం సాధ్యంగాదు. దీనికి అధికారాపేక్షోత్పత్తి ప్రచారంకంటే అధికంగా ప్రచారం కావలసిన అవసరంగూడా ఎంతోవుంది.

అలాగాకుండా, పాదుగునుగోసి పాలుత్రాగే వరకు వస్తారా ఆనాడు దేశస్థితి అగోచరమే అవుతుంది. రాజకీయ స్వాతంత్ర్యమును సంపాదించిపెట్టిన కాంగ్రెసు ఆర్థిక, సాంఘిక న్యాయాలను గూడా నెలకొల్పుతుందని, నెలకొల్పగలశక్తి దానికొక్కదానికే వుందని ప్రపంచం కాంగ్రెస్‌పై ఎంతో ఆశపెట్టుకొనివుంది. అభ్యుదయకర ప్రణాళికల నమలుపరచడంలో, అభివృద్ధినిరోధకుల పలుకుబడితో కాంగ్రెసు వెనుకంజవేస్తుందనే నిందగూడావుంది. ఇప్పటికీ మించిపోలేదు. ఆనిందను మాపుకొను అవకాశం ఎంతోవుంది. ఒక నిర్దిష్ట కార్యక్రమంతో కాంగ్రెసువాదుల ఆత్మ పునీకరణతో కాంగ్రెస్ పురోగమిస్తే దాన్నడ్డగల శక్తి దేశంలో వుండదు. దానివల్ల దేశం బాగుపడుతుంది. మహోజ్వల చరిత్రగల కాంగ్రెసునామం కలుషితం గాకుండా, వినూత్న శోభగూడా చేకూరుతుంది. కాంగ్రెస్‌ను యీస్థితికి తెచ్చుటకు కాంగ్రెస్ వాదులు యికమీదనైనా హృదయ పూర్వకంగా కృషిచేస్తారా?

మరొక ప్రమాదంగూడా కాంగ్రెస్‌ను ఎదుర్కొంటున్నది. దేశంలోని అన్ని కాంగ్రెసేతర, వామపక్షాలు ఏకమై కాంగ్రెస్‌ను పతనం జేయాలని సంకల్పిస్తున్నవి. ఈ విషయం మొన్న కలకత్తాలో సెహూరి సభకు వ్యతిరేకంగా వామపక్షీయులు పెట్టిన సభే రుజువుపరచింది. సోషలిస్టులకు మాతృసంస్థయైన కాంగ్రెస్ కంటే విదేశీగులాం, దేశద్రోహాకర పార్టీయైన కమ్యూనిస్టు పార్టీయే ఆత్మీయమైంది! ఎంతమార్పు!! అసలు యీ వామపక్షాలన్నిటి దృష్టి ఏ ఒక్కవర్గ క్షేమంపైనే కేంద్రీకృతమై వుంటుంది. తక్కినవారి వర్గాలబాగును విస్మరించడంగూడా జరుగుతున్నది. అన్ని వర్గాలను సమానదృష్టితో చూడగలిగినది, చూస్తున్నది ఒక్క కాంగ్రెస్ మాత్రమే. దీనికి పతనం సంభవిస్తే ఫ్యాక్టరీ కార్మికేతర వర్గాలన్నిటికీ మంచిరోజులు రావనుకోవలసివుంటుంది. ఈవిపత్తునుండి దేశాన్ని రక్షించుటకైనా కాంగ్రెస్‌ను పునరుజ్జీవింపచేయడం అవసరం.

నెల్లూరు జిల్లాబోర్డు ఎన్నికలు

★ ★ ★ మా రాజకీయ విజ్ఞాని ★ ★ ★

రాష్ట్రకాంగ్రెస్ ఆదేశానుసారం సెలెక్షన్ బోర్డు 5 గురు సభ్యులను ఎన్నుకొనుటకు జిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం 16 తేది రాజాగారి కళాశాలలో జరిగింది. 156 మంది సభ్యులుగా 123 మంది సభ్యులు మాత్రమే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రింది తీర్మానములు కావింపబడిన పిమ్మట సింగిల్ ట్రాన్స్ఫరబుల్ ఓటింగు ప్రకారం ఎన్నికలుజరిగెను. ఎన్నిక ముందు జరిపిన రాజీ సంప్రతింపులు విఫలమైనవి. తర్వాత అయిదుగురు సభ్యులుకుగా ఏ.సి. సుబ్బారెడ్డి పక్షంవారు నలుగురు సభ్యుల పేర్లుమాత్రమే ప్రతిపాదించిరి. బత్తెన రామకృష్ణారెడ్డి పక్షంవారు రెండు పేర్లను సూచించిరి. అయిదుగురు సభ్యులకుగా 6 పేర్లు ప్రతిపాదింపబడినందున ఎన్నిక జరుగవలసివచ్చింది. ఏ. సి. సుబ్బారెడ్డి పక్షంవారు నలుగురున్నూ, బత్తెన రామకృష్ణారెడ్డి పక్షంవారు ఒకరున్నూ ఎన్నుకోబడిరి. అయిదుగురు సభ్యుల వివరం:- (1) కమతం మల్లుగం (2) ఏ. సి. సుబ్బారెడ్డి (3) దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డి (4) పత్తిపాటి వెంగయ్య (5) గుర్రం చెంచయ్యగార్లను ఎన్నుకొనిరి.

ఏ. సి. సుబ్బారెడ్డిగారిపక్షం వల్లురిలో దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డిగారు, ఏ. సి. రెడ్డికి బంధువైనా ఏపక్షానికీ చెందనివాడని మనం అనుకోవచ్చు. బత్తెన రామకృష్ణారెడ్డిగారి పక్షంలో గుర్రం చెంచయ్య, గుడ్డేటి వీరసుబ్రహ్మణ్యంగార్ల పేర్లు ప్రతిపాదింపబడగా చెంచయ్యమాత్రం ఎన్నుకోబడినందున గుడ్డేటిపేరు ఎగిరిపోయింది.

తీర్మానములు:- "రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గమువారు స్థానికసంస్థల నియమావళిలో మార్పుగావించుట అశాస్త్రీయమని ఆక్షేపించుచూ అట్టి మార్పులను పూర్తిగా విరమించుకొనవలసినదిగా కోరినను రాష్ట్ర కార్యవర్గమువారు వుపసంహరించుకొననందున యీ విషయము పరిష్కారమునకై అఖిలభారత కాంగ్రెసుసంఘమువారికి తెలిపియుండ వారితీర్పు రాకముందే రాష్ట్రసంఘము గావించినమార్పులను కొద్దిగాసవరించుకొని నూతన నియమముల ఆచరణలోపెట్టి నిరంకుశముగా నిర్బంధించుటను ఈసంఘమువారు పూర్తిఅసమ్మతిని తెలుపుచు రాష్ట్రసంఘమువారి వుత్తరువును శిరసావహించుచున్నారు.

"సందిగ్ధావస్థలో దాఖలుచేయబడిన దరఖాస్తులు తాము చెల్లించినరుసుము వాపసుచేయుయేర్పాటుతోటి విత్ డ్రా చేసుకొనుటకును వుత్తరువులు నిరకముగా తెల్పినమీదట యింకను దరఖాస్తులు దాఖలుచేసుకొనుటకు సావకాశమును యివ్వవలసినదిగా రాష్ట్రసంఘమువారిని కోరడమైనది."

ఏమైనా ఈతీర్మానాలేమీలేకుండా సెలక్షన్ బోర్డుఎన్నికతో మాత్రమే కార్యక్రమం ముగించివుంటే బాగుండేదని మా అభిప్రాయం.

ఈ సెలక్షన్ కమిటీ వారు యీక్రింది విధముగా పర్యటనచేసి సభ్యులను నిర్ణయింతురు.

25—7—49 సా॥ 6 గం దర్శి
26—7—49 ఉ॥ 8 గం పొదిలి
సా॥ 6 గం కనిగిరి
27—7—49 ఉ॥ 8 గం కందుకూరు
సా॥ 6 గం కావలి

28-7-49 ఉ॥ 8 గం నుండి నెల్లూరులోనే (కాంగ్రెస్‌కార్యాలయమున) నెల్లూరు, కోవూరు ఆత్మకూరు, రాపూరు, ఉదయగిరి, సూళ్లూరుపేట వెంకటగిరి, గూడూరు తాలూకాల అభ్యర్థుల విచారణజరిపి పూర్తిచేయబడునని జిల్లాకాంగ్రెస్ కమిటీవారు ప్రకటించిరి.

ఆగస్టు 9, 10 తేదులలోనే నామినేషన్లు దాఖలు చేయుతేదిఅని ప్రభుత్వంవారు నిర్ణయించినందున సెలక్షన్ బోర్డువారు 30, 31 తేదులు నాయుడుపేట, గూడూరు సంచారకార్యక్రమమును రద్దుచేసుకొని 28 తేదిన నెల్లూరులోనే పైప్రకారం విచారణ జరిపెదరు. దరఖాస్తుపంపుకొన్న అభ్యర్థులు, కాంగ్రెస్‌వారు ఆయా తాలూకాలలో కమిటీవారిని కలుసుకొని విచారణలో పాల్గొని యీ కార్యక్రమమును విజయవంతముగ సాగించమని జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు కోరుచున్నారు.

* * *

బత్తెన రామకృష్ణారెడ్డిగారు ఓటరుగా వచ్చారు. పాత లిస్టులో వీరి పేరువుంది. మధ్యలో అచ్చు పొరపాటున వీరిపేరు ఎగిరిపోయింది. కావటగా చేర్చేదానికి అంగీకరించారు. అయితే ప్రకాశంపంతులంతటివాడుగూడా చేయిజేసుకోవలసివచ్చింది. ఎలక్షన్ వ్యవహారాలు గోపాలరెడ్డి మంత్రి చూస్తున్నందున, బత్తెన రామకృష్ణారెడ్డిగారిని ఓటరుగా చేర్చడం అతని నిష్పాక్షికదృష్టికి మెరుగుపెట్టింది.

* * *

గతవారం జిల్లాబోర్డు అభ్యర్థుల మంచిచెడ్డలను గూర్చి చేసినవిమర్శలమీదచాలామందికి ఆగ్రహం వచ్చినట్లుంది. విమర్శలంటే ఎందుకు వులిక్కిపడతారో మా కర్థంగావడంలేదు. ప్రజాసేవ చెయ్యడానికి ఎవ్వరు రాజకీయరంగంలో కాలు పెడతారో వారంతా ముందు విమర్శకులొగ్గదానికి సిద్ధంగా వుండవలసివుంటుంది. ఆ ఓర్పు, ఆ సహనంలేనప్పుడు రాజకీయరంగం దృష్టినుండి తొలగడమే మంచిపని.

వ్యక్తిగత యీర్ష్యలు, అభిమానాలు, పక్షభేదాలు లేకుండా జనరల్ గా లఘువిమర్శమాత్రమే గత పర్యాయం చేశాము. అందులో వ్యక్తిగత యీర్ష్యలకు ఏమాత్రం తావివ్వలేదు. తానుకొన్న అర్థమైతే మాత్రం తనముఖాన్ని వున్నదున్నట్టుగాకుండా వ్యతిరేకంగా చూపిస్తుందా? తనిష్టప్రకారం, తన అద్దం చూపలేదని దాన్ని పగులగొట్టుకొంటాడా? మరొకడ్డమైతే మాత్రం అంతేగదా! ముఖానమసి తుడిచివేసుకోవలెగాని అద్దాన్ని పగులగొట్టడం ధర్మమా? లోటుపాట్లుంటే సవరించుకోవలెగాని, యదార్థం చెప్పినందుకు వారిపై ఆగ్రహించడం వివేకం

—తరువాత 7 వ పేజీలో

నెల్లూరు వుబుస్పోట్లు

—విమర్శకుడు—

అప్పాజీ

పండిత రావు ఆర్ట్ థియేటర్సువారు అప్పాజీ నాటకమును 16 తేది నెల్లూరులో శేషాల దశయ్య అధ్వర్యాన ప్రదర్శించిరి.

అప్పాజీ - అంటే తిమ్మరుసు పాత్రను ధరించిన పండిట్ రావుగారి ప్రతిభ, నటనాకౌశలము, భావప్రదర్శనము, భాషోచ్చారణాపటిమ ప్రత్యేక ప్రశంసార్హములు. చరిత్రాత్మక నాటకమును రక్తి కట్టించారంటే రావుగారి ప్రతిభే కారణము. హిందీ మేవాడ్ పతనంలో వీరిపాత్ర మహోజ్వలనీయంగావుంటుందని అంటారు. ఇట్టి అసాధారణ నటకులు ఆంధ్రదేశంలో బహుకొద్దిమందిమాత్రమే వున్నారు. దొరస్వామయ్యంగారికి తర్వాత వీరి పాత్ర నెల్లూరీయులకు దర్శనీయముగా కనుపించినది. నెల్లూరు పెద్దలందరు వీరిని రాబించి మాట్లాటు వీరి ప్రజ్ఞాకౌశలాలను దర్శించి కిరాయి నటులచే రుపృపట్టిన హృదయమాలిన్యాలను తొలగించుకోడం బాగుంటుందేమో!

దశయ్య, శివకమ్మ, చంద్రశేఖరంగార్లు పండిట్జీ ప్రతిభావంతమును సేవనుగూర్చి కొనియాడిరి.

హరిజన్ వెల్ఫేర్ కమిటీ.

18 తేది కలెక్టరు అధ్వర్యాన జరిగినది. పిచ్చుమంతలు, హెచ్చునామములనుగూర్చిన రాఘవయ్యగారి తీర్మానమున్నూ; దేవాదాయపు భూములు హరిజనులకిచ్చుట, దేవాలయ ధర్మకర్తలుగా, పూజారులుగా హరిజనుల నియామకాన్నిగూర్చి కలెక్టరు తీర్మానమున్నూ; గ్రామాలలో హరిజనులకు చాకలి, మంగలి సేవచేయవలెననెడి యిస్కా వెంకయ్యగారి తీర్మానములున్నూ తదితర తీర్మానములున్నూ ఆమోదింపబడినవి. రాఘవయ్యగారు హరిజనుల సహపంక్తిభోజనంలోతిప్పు, తక్కినన్నిటా సహకరిస్తాననడం అంతరుచికరంగా కనుపించదంలేదు.

మోసగాడు

ఈమధ్య హరిజనహాస్టల్లోని సబ్రిహ్మణ్యమనే కుర్రవాడు ఏమగ పట్టాభిరామరెడ్డిగారి లెటర్ హెడ్ మీద దర్శి గురుస్వామి శెట్టిగారిపేర 20 రూపాయిలు పంపవలసినదిగా పట్టాభిరామిరెడ్డిగారు వ్రాసినట్లు ఒక ఫోర్జరీ వుత్తరం వ్రాసుకొని 20 రూపాయిలు లస్టాయించుకొని పోయినాడట. తర్వాత దగాఅని తేలింది. ఈకుర్రాడు యీహాస్టల్ లో అప్పుడప్పుడూ యిలాంటి మోసాలే మరికొన్ని చేస్తున్నట్టుగూడ తెలుస్తున్నది. ఇట్లాటివాణ్ణి వెంటనే మెడబట్టి నెట్టి హాస్టల్ గౌరవాన్ని కాపాడడం ధర్మం.

పట్టయ్యా! క్రైస్తవ బాలురు కొందరు హరిజనులని పేరుపెట్టుకొని హరిజనుల వసతులను మాకు తున్నారట. వాళ్లెవరో కొంచం చేసిపా రెయ్యి!

ఈసందర్భంలో ఒకమాట: పట్టయ్య స్వార్థత్యాగాన్ని, ఆయన హరిజనులకుచేయు నిరంతర సేవనుగూర్చి నేనుప్రశంసించేదానికంటే ఆయనచే నడపబడుతున్న హరిజనహాస్టలును దర్శించి చేతైన సహాయంచేయుడమే ఆయన్ను మనం గౌరవించడంగా వుంటుంది.

బండిపట్టాలు

రైతులకు బండ్లకు సరఫరాకేసే నిమిత్తం, వ్యవసాయశాఖావారికి బండిపట్టాల పంపకం ఒప్పగించారు. వారుచేస్తున్న అక్రమాలు విపరీతంగా వున్నవి. భూములు లేనివాళ్లకు, బండ్లులేని వాళ్లకుగూడా పట్టాలు లభ్యం గావడం, నిజంగా బండ్లున్న రైతులు పట్టాలు దొరక్క బాధపడడం తటస్థిస్తున్నది. తప్పు దొరికినప్పుడు వెంటనే పైవారు తగిన చర్య జరిపితే ముందు అక్రమాలు జరగకుండా వుండడానికి వీలుంటుంది. కొన్ని నిదర్శనాలు క్రింద చూడండి.

(1) తేలూరు చెల్లపు రమణయ్యకు బండిలేదు. ఇప్పుడొక జతపట్టాలివ్వబడినవి. మూడుమాసాల ముందు ఒకజత యివ్వబడినవి. (2) నెల్లూరు వి. దయానిధికిఒక జత పట్టాలివ్వబడినవి. వీరికి భూమిగాని, వ్యవసాయంగాని, బండిగానిలేదు. (3) యస్. అంజనేయరెడ్డి, వి. వెంకయ్య, ఇ. చిన్నయ్య, ఎ. బాలయ్య వీరవ్వరికీ బండిలేకనే పట్టాలివ్వబడినవి. (4) నెల్లూరు షేక్ అబ్దుల్ అజీజ్. వీరికి భూమిలేదు. బండిలేదు, వ్యవసాయంలేదు. బండి పట్టాలు మాత్రం యివ్వబడినవి. (5) ఇందుకూరు కృష్ణారెడ్డి (కొత్తూరు) ఆరుమాసాలనాడొక జత, యిప్పుడొక జతయివ్వబడినవి. (6) కొత్తూరు యర్రంరెడ్డి రంగారెడ్డి ఈ కమ్యూనిస్టు మొన్ననే జైలునుండి వచ్చారు. ఈయనకు బండీలేదు, పట్టాలుకావాలన్న దరఖాస్తులేదు. (7) నెల్లూరు సి. కృష్ణారెడ్డి:-వీరిబండి అమ్మబడింది, వ్యవసాయంలేదు. ఇదివరకే రెండుజతల పట్టాలు వీరింటిముందు పడున్నవి, తిరుగా యిప్పుడొక జత ప్రసాదించబడింది. (8) నిడిగుంటపాలెం కె. కుబేరసింగు- వీరికి బండిలేదు_ బండిపట్టాలు మాత్రం యివ్వబడినవి. (9) నెల్లూరు బి. ఎర్రయ్య- వీరికి యీ సంవత్సరమే రెండు జతలివ్వబడినవి. తిరుగా యివ్వడివ్వబడినవి.

ఇట్లే ఎన్నో అక్రమాలు జరుగుతున్నవి. తెలియక జరిగిన పొరపాటంటే మాత్రం మేమొప్పుకోము. ఇది పరిశుద్ధంగా, బుద్ధిపూర్వకంగా తెలిసి జరిగినతప్పు అనడం సబబుగావుంటుంది.

మరొక మెడిలిస్కూలు

నెల్లూరు స్టోన్ హాస్పిటలులో బాలికలకు మెడిలిస్కూలొకటి మునిసిపాలిటీవారు స్థాపించబోతున్నారు. దీనికి స్వర్గీయ మజ్జిగ బలరామరెడ్డిగారి ధర్మపత్ని 15 వేల రూపాయలు విరాళమిస్తుందని, ఆమెపేరు పెట్టారని వింటున్నాము. శ్లాఘ్యమైనపని.

కాలేజిహాస్టలు

పెహ్రా మాన్షన్సులో కాలేజిహాస్టలు ప్రారంభిస్తున్నారు. మన నేషనల్ లాడ్జివారి అధ్వర్యమున భోజనం, టిఫిన్ కలసి నెలకు 35 రూపాయలట. ఈకాలంలో తక్కువరేటే. నేషనల్ లాడ్జివారు ఒప్పుకోడం మంచిపనే! వారికి కావలసింది పేరుగాని కేవలం లాభంగాదు.

చల్లాయానాదులహాస్టలు

ఈవారంలో చల్లాయానాదులకొక హాస్టలు రాఘవయ్యకృషివల్ల ప్రారంభించబడింది. మంచి యానాదులకొకహాస్టలు,చల్లాయానాదులకొకహాస్టలువుండవలెనా? ఇవిరెండూ ఏకంచెయ్యలేకపోతే యానాదివుద్ధరణ ఎలాజరుగుతుంది? బ్రాహ్మణులు మాల, మాదిగ, ఎరుకలవారితో సహపంక్తిభోజనం జరుపవలసిందిన్ని, వారిలోవారికిమాత్రింపత్యేక హాస్టలు వుండవలసిందేనా?

మా యభిప్రాయం, హరిజన హాస్టల్ గాని, యానాదిహాస్టల్ గాని యికప్రత్యేకంగావుండనవసరంలేదు. అంతా ఒక హాస్టల్ గానే వుండవలె. విద్యాలయాలలో బడుగతుల పిల్లలకు గ్రాంటులివ్వవలె. అంతేగాని వేరేహాస్టళ్లు యిక నడపకూడదు.

ప్రొగ్రెసివ్ యూనియన్

నెల్లూరు వర్ధమానసమాజం ఎన్నికలు మొన్న 17 తేది జరిగి శేషాల లక్ష్మీనర్సారెడ్డిగారి సభ్యత్వములుగాను, గుర్రం సుబ్బరామయ్య, వంగన్న, చుండూరు వెంకటరమణయ్య, బి. వి. సుబ్బారెడ్డిగార లుపాధ్యక్షులుగ, కె. తిరుపతిరెడ్డిగారిని కార్యదర్శిగాను, శేషాల పట్టాభిరామిరెడ్డి, తిక్కవరపు రామిరెడ్డిగారలను రాజపోషకులుగను యెన్నుకున్నారు.

కొనను 11.వ పేజిలో—

గూడూరుసంగతులు

ధర్మరాజులతిరునాళ్ళ కార్యక్రమంలో గతవారం పొరపాటు పడింది. ఈ వారం జమీన్ రైతులో సరిగా వున్నది.

* * *

ధర్మరాజుల తిరునాళ్ల రానేవచ్చింది. జరుగాలనా పనిలేదా! ఆనెంతవరకు వాదులాట బాగా నేవుంటుంది. కాని జరుగుతుండేటప్పుడు అందరూ ఒకటికావడం సబబుగా వుంటుంది. కావున తిరునాళ్లకు వచ్చినవారికి గూడూరు పౌరులంతా ఒకటిగా కనుపడి లోటులేకుండా చూడడం ధర్మం. పోలీసు బందోబస్తువుండి పిక్ పాకెట్లు జరగకుండా చూడవలె. పోకల రామయ్య నాయుడుగారి శాంతి సేవాదళం, మన్నారు కృష్ణారావుగారి స్కౌట్ పిల్లలు మున్నగు సేవా పరులంతా చటపట్ దిరుసులువేసుకొని జనంలో కనుపడవలె. రంగనాయకమ్మగారుగూడా మహిళ వలంటీర్లను యేర్పాటుచేస్తే బాగుంటుంది. తమకు శక్తి లేకుంటే యితరచోట్ల నుండయినా వాలంటీర్లను రప్పించడం బాగుంటుంది. ఈనాలుగు రోజులు మరొక ఆసుపత్రిని పెట్టడం- బియ్యం, నీళ్లు, లైట్లు అన్ని యేర్పాట్లు సక్రమంగా జరిగేట్టు చూడండి.

బిట్రగుంటనుండి నాయుడుపేట వరకు ప్రతి రైలుకు రెండుమూడు పెట్టెలు అధనంగా తగిలించడంగూడా బాగుంటుంది.

* * *

17 తేది సుదినంగా వున్నందున హరిజన హాస్టలును పునరుద్ధరించారు హెడ్మాష్టరు కృష్ణారావుగారు. వీరి పట్టుదలతో యీ సంస్థ త్వరగా అభివృద్ధి కెందవచ్చు. —మా. వి.

జిల్లాబోర్డు ఎన్నికలు

[6 వ పేజీ కొరవ]

పోతుందా? ఒకవేళ మావిమర్శల్లో సత్యానికి దూరముంటే ఎత్తి చూపెట్టొచ్చు. మా తప్పులుంటే మేముసవరించుకొనితీరుతాము. లోకంలో తనతప్పెప్పుడూ తనకు తెలియదు. ఎదటివాడు చూపెట్టినప్పుడు సవరించుకోడానికి ప్రయత్నం చాలగాని ఆక్రోశపడడం సబబుగాదు. మేము న్యాయంగా, ధర్మంగా తూచి విమర్శించాము. అందువల్లనే కొందరు బత్తెన రామకృష్ణారెడ్డి పక్షంవారిని గూడా మంచిగా తోచినందున మంచిగానే విమర్శించాము. అల్లూరు సర్కిల్లో బత్తెన రామకృష్ణారెడ్డి వ్యతిరేకుడైన పర్వతరెడ్డి చంద్రశేఖర రెడ్డిగారిని సపోర్టు చేయకుండా, రామకృష్ణారెడ్డి పక్షీయుడైన రాజారాంరెడ్డిగారిని ఎందుకు సపోర్టు చేశాము? కోవూరు సర్కిల్లో బుర్లా రంగారెడ్డిగారు హైస్కూలు విషయంలో శ్రద్ధపుచ్చుకోలేదని విమర్శించలేదా? పొదలకూరు సర్కిల్లో కలిమిలి సుబ్బలక్ష్మమ్మను సపోర్టు చెయ్యకుండా, ఎదటిపక్షం రంగనాయకమ్మనెందుకు సపోర్టు చేయవలసి వచ్చింది? ముత్తుకూరు సర్కిల్లో వంగల్లు, ఏ. సి. పార్టీవాడైన దువ్వూరు వీరరాఘవరెడ్డిని సపోర్టు చెయ్యకుండా మనుబూరు సుందరరామిరెడ్డి నెందుకు సపోర్టు చేయవలసివచ్చింది?

ఇదంతా న్యాయంగా, నిష్పాక్షికంగా వీరి తోచిందో అది వ్రాశామేగాని వ్యక్తులు అంతకంటే యితరంగా భావింప కుందురుగాక!

* * *

నెల్లూరుకనుపూరు సీటుకు సోమిరెడ్డి ఆదినారాయణ రెడ్డి,మనుబోలు ఆదినారాయణ రెడ్డిగారలు చేసినారు. సోమిరెడ్డి ఆదినారాయణ రెడ్డిగారు సత్యాగ్రహి, మూడుమాసాలు జైలు వులును రుచిజూచాడు, లేబర్ లీడరు. మనుబోలు ఆదినారాయణరెడ్డి గారివు మునసిఫ్ గా, ప్లానుమార్కు లేకుండా పనిచేస్తున్న వ్యక్తి. అయితే ఖదరు ధరిస్తాడు. ఇక్కడ ఎవర్ని నిర్ణయించినా ఒకరికొకరికి భైనమ్యాలుండవు.

* * *

నాయుడుపేటకు కేటింబాక శ్రీనివాసులరెడ్డి వేసినట్లు గతవారం సూచించాము. కాని అది నాయుడుపేటకు కాదని, నాయుడుపేటకని తెలుస్తున్నది. ఈ శ్రీనివాసులరెడ్డి ప్రస్తుతం చిన్నమాలవాస్తవ్యుడు. వెనుక చెంగల్పట్టుజిల్లా అక్కపట్టులోవుండి, ఇప్పుడు చిన్నమాలవాసి అయినాడు. మన ఆరకభూమి బలరామరెడ్డికి బంధువౌతాడు. ఇదీ వీరి అర్హత.

నాయుడుపేటకు ఆరకభూమి రామచంద్రారెడ్డికూడా వేసినాడని, అయితే అదిగదువుతప్పిన తర్వాత రాష్ట్రకాంగ్రెస్ కు పంపబడిందని తెలుస్తున్నది. కాని దీన్నిగూర్చి రాష్ట్రసంఘాన్నుండి జిల్లాసంఘానికి ఏవుత్తరువులూజారీఅయినట్లులేదు.

నైనా మొహిద్దీన్ సాహెబు కుమారుడు ఇండిపెండెంటుగా పోటీకెస్తాడని వినవచ్చినమాట అబద్ధమంటున్నారు. ఆయన మొగించుకున్నాడట. ఆలేకుం సలాం!



మన నెల్లూరుజిల్లా ప్రిన్సిపల్ జిల్లామునిసిఫ్ గారైన శ్రీ తేళ్ల కృష్ణమ్మచారిగారి జ్యేష్ట పుత్రిక కన్యాకుమారి తన తల్లిదండ్రులను. సోదర, సోదరీమణులను బంధువర్గాన్ని దుఃఖ సాగరంలోముంచి జూలై 14 తేది అకాల మరణము నొందినది.

చనిపోవునాటికి ఆమెవయస్సు 16 సం॥లు స్కూల్ ఫైనల్ చదువుచుండినది. కొలది రోజులుగా జబ్బుతో నెల్లూరు హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించినది. తల్లిదండ్రులు, ఆప్తబంధుమిత్ర వర్గము, ఆమె గుణగణాలు తెలిసినవారెల్లరూ శోకార్తులైనారు. దయామయుడగు పరమేశ్వరుడు ఆమె ఆత్మకు శాంతిచేకూర్చుగాక.

—టి. వి.

నెల్లూరుజిల్లా సర్కారు ఉద్యోగస్థుల

కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

నెల్లూరు — నె 5313 రు.

—నోటీసు—

ఆదివారం 24_7_49 టౌన్ హాలులో కార్యక్రమము.

ఉదయము : 7.30 గంటలకు మహాజనసభ.

సాయంత్రం : 3.30 గంటలకు రజతోత్సవము)

రజతోత్సవపు అధ్యక్షులు :

శ్రీ కె. జగదీశయ్యర్, బి. ఏ. (Hons. కోయంబత్తూర్.

సొసైటీమెంబర్లు యావన్మంది విచ్చేయ ప్రార్థన.

నెల్లూరు 20_7_49 } బి. వెంకటస్వామి, కార్యదర్శి.

పునర్జన్మము కలిగించు
మహాత్ముని ప్రసాదము
'పుంసత్వఖర్జూరపండ్లు' అమృతతిలా
ఇవి ధాతుపుష్టి, వీర్యవృద్ధి, శీఘ్రస్ఖలనము మొదలగు వానిని తొలగించి జఠరాగ్నిని వృద్ధిచేయును. దాంపత్యజీవితమందు సుఖము నొసంగును. అతిక్రమమునందు పోయిన శక్తిని తిరిగి కలిగించును. ఆకస్మికముగా వచ్చు మరణములను, వృద్ధాప్యమును నివారించును.
ఎండిపోయిన వృక్షమువల్లె మెలుచిన్నట్లు నవ యవ్వనం వీర్యపటుత్వం, దీర్ఘస్ఖలనము, జీవనరములకు అమృతంగా శక్తి కలిగించి, స్త్రీ పురుషునికి సమాన క్షేమము కలిగించును.
'అమృతతిలా' వల్ల అంగసంబంధకశిథిల్యాలం కలిగి పరిపూర్ణ అంగమును పెంచును. 15 రోజులకు 30 పండ్లుగల 1 టిన్ను, అమృతతిలా సీసా యొక్క రు 10 లు పోస్టుఖర్చులేదు
రాజవైద్య H. M. కమాలుద్దీన్
కార్వేటినగరం P. O. -(చిత్తూరుజిల్లా)

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
O. P. No. 39 of 49.

చెంగిరాల పద్మావతమ్మ —పిటీషనరు
వ. సుబ్రహ్మణ్యం —రెస్పాండెంటు

యీ పెంబర్ను పిటీషనరు- రెస్పాండెంటు స్వాధీనములోనున్న మయినరు పిల్లవాడు ధరణికోట వెంకటసుబ్రహ్మణ్యమునకు తమ్ము Personal and property గార్డియన్‌గా నియమించవలెనని కోరుచూ పిటీషన్ దాఖలు చేయున్నది. గనుక యిందు విషయమై రెస్పాండెంటునకు గల ఆక్షేపణలను 25-7-49 తేదీన నెల్లూరుజిల్లా కోర్టులో తెలుపవలసినదిగా యీ పనిమ్ముందు ప్రకటింపబడమైనది.

—చుండి విశ్వనాథం
పిటీషనరు- వకీలు.

జిల్లా ఆహారకమిటీ
(1 వ పేజీ కొరవ)

కో ఫుా రు తాలూకాలో రైతులు పట్టినుండి 3167 దరఖాస్తులులోనను కొరకు వచ్చినవి. 48 తప్ప మిగత వారందరికి లోనులు యివ్వబడినవి.

2-7-49 తేదీన జిల్లాలో ఆహార పదార్థముల స్థితి యిలాగు వున్నది.

బియ్యము	6655	టన్నులు.
గోధుమలు	39	,,
సెమొలినా	12	,,
మైదా	27	,,
మొక్కజొన్న	2	,,
జొన్నలు	835	,,

గోధుమలు ఎక్కడెక్కడ నిల్వచేయబడివున్నవో అన్నిచోట్ల ఆరోగ్యశాస్త్ర అధికారులు పరిక్షచేసి, వాటిని శుభ్రపరచినారు. నిల్వవున్న గోధుమల నమూనాలను మద్రాసునకు పరిక్ష నిమిత్తము పంపినారు. ఆరోగ్యశాస్త్రాధికారి యీ గోధుమలు ప్రజల ఆరోగ్యమునకు భంగకరముకావు అని సర్టిఫికేటు యిచ్చేవరకు ప్రజలకు యీ గోధుమలు అమ్మబడవు. అందువలన గత రెండువారములనుండి గోధుమలు యిచ్చుటలేదు. పాతస్టాకును యీ జిల్లాకు నిర్ణయించిన 100 టన్నుల క్రొత్త స్టాకు వచ్చేలోపల యీవస్తు అమ్మవలెనని దలంచుటకు యేర్పాటు చేయుచున్నాము. గోధుమల నిల్వ 80 టన్నులనుండి 39 టన్నుల వరకు తగ్గించినాము.

5 టన్నులు సాంబా గోధుమలు పస్తయి కాలిపోయినవి. వాటిని డాక్టరు సర్టిఫికేటుమీద వారమునకు ఒక మద్రాసు పడివిప్పిన యివ్వ వచ్చునని పుర్తయుపులు చేయబడినవి.

ఈగోధుమలు కూడ చెడిపోయినందున బాగుచేసి రవెన్యూ బోర్డుకు వ్రాసి యీ డాక్టరు సర్టిఫికేటు నిబంధన తొలగించవలసినది. ఇక మీదట తాలూకా సప్లయి ఆఫీసర్ల సర్టిఫికేట్లను యిచ్చి పర్మిట్లమీద యీ సాంబా గోధుమలు యివ్వబడును.

సెమొలినా వాడుటకు ప్రజలెవ్వరును యిష్టపడుటలేదు. దానిని వుపయోగించుటనుగూర్చి ఆలోచించుటకు యీ మధ్య కలెక్టరుగారు హోటలు యజమానుల సమావేశము జరిపిరి. చాలధరకు విక్రయించు పౌను 1-కి 15 అణాల సెమొలినా తీసుకొనుటకు అంగీకరించిరి. ఈ సెమొలినాను ఖర్చుపెట్టు విషయం చాల కష్టతరమైనది. దీనిని యీ జిల్లానుండి బదిలీ చేయుంచవలసిందని రెవెన్యూబోర్డువారిని కోరినాము.

మైదా రొట్టెల అంగళ్లకు, మిఠాయి అంగళ్లకు, నేవియా తయారుచేయువారికి యివ్వబడినది, వారము వారము యిచ్చుటవలన స్టాకు తగ్గిపోయినది. అందువల్ల దీనిని యేవియు దయామువెంట అవసరములేదు. ప్రభుత్వ లెఖలలోయున్న మాసూరుపేట, నెల్లూరు, కావలి, సింగరాయకొండలలోని యావత్తు మైలో స్టాకును కోయం బత్తూరు జిల్లాకు బదిలీచేసినాము. స్థానికజొన్నలు లభ్యమగుచున్నందున మైలో ప్రజలెవ్వరును కోరుటలేదు.

ధాన్య సేకరణ

ఈ జిల్లాకు నిర్ణయించిన 67 వేల టన్నుల బియ్యమునకుగాను 44 వేల టన్నుల సేకరణ జరిగినది. మిల్లు స్వంతదారుల సమావేశము యేర్పాటు చేయబడినది. దానికి డెల్టాలోని ధాన్యసేకరణ వుద్యోగులు హాజరైరి.

నిర్ణయించిన 50 వేలటన్నులు సేకరించుటకుగాను ప్రత్యేక ప్రయత్నములు 1.7-49 నుండి చేయించుటకు యేర్పాటు చేయడమైనది. నెలాఖరు లోపల ప్రతిమిల్లుదారు ఎంతెంత సేకరింపవలసినది కూడ నిర్ణయింపడమైనది.

వాతావరణస్థితి బాగుగ వున్నందున బ్లాకు మార్కెట్టులలో జాస్తిధరలు రానందున దొంగ రవాణ నిబంధనలు చాలదునుకుగా పనిచేయు చున్నందున అన్నిటికంటె ముఖ్యము రైతులు సుహృద్భావముతో దాచివుంచిన ధాన్యము యీ సమయములలో యిచ్చుచున్నందున ధాన్యసేకరణ విరివిగా చేయుటకు వీలుపడినది. ఈవిషయంలో ఎక్కువప్రోత్సాహము కలిగించుటకు కలెక్టరు గారు ధాన్యము యిచ్చుటకు 31.7.49 వరకు కాలము పొడిగించిరి. అదిగాక రాబోవు మాసములలో మనకు పూర్తిగా యిచ్చు ధాన్యమునకుగాని అధికార్ఘభిత్యా సేకరించు ధాన్యమునకు కొంత తగ్గుదల కూడ చూపినారు.

ఆగస్టులో 0-2-0 తక్కువ, సెప్టెంబరులో అయినయెడల 0-4-0 అక్టోబరులో 0-6-0 తక్కువ. ఇంతవరకు 26 వేల టన్నుల బియ్యం ఎగుమతి చేయబడినది. మనజిల్లాకు నిర్ణయించిన 30 వేలు పూర్తి చేయుటకు యింకను 4 వేలటన్నులు ఎగుమతి చేయవలసివున్నది.

ఈసంవత్సరము ముఖ్యముగా గమనించదగిన విషయము ఒకటివున్నది. చాలచోట్ల తెల్లజొన్న నాటినారు. ఇవి త్వరితముగా అక్టోబరుమాసములోనే ఫలితమునకువచ్చును. అందువల్ల తరువాత మాసములకు చాలవుపయోగకారిగా వుండును.

యీ తెల్లజొన్న నాటుట విషయమునుగూర్చి ఆలోచించుటకు యీమధ్య కలెక్టరుగారు దరి మ్యూనిసిపల్ ఆఫీసర్ల మెజిస్ట్రేటు ఇంట పెద్ద సమావేశము జరిపారు. జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసరుగారు తెల్ల జొన్న నాటు కాలము అయిపోయినదని చెప్పినందున, డి సెంబరు నెలలో కోతకువచ్చె జి. బి. యి 24 రకము ధాన్యము జాస్తిగా నాటుటకు ప్రోత్సహించవలెనని తీర్మానించడమైనది. యీ జి. బి. యి 24 విత్తనములను బయట జిల్లాలనుంచి తెప్పించి రైతులకు సప్లయిచేయుటకు జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసరు తగుచర్య తీసుకొనుచున్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారు జి. బి. 24 నాటు భూములకు నీరుయిచ్చుటకు ప్రత్యేక యేర్పాటు చేయుటకు అంగీకరించినారు.

బయటిజిల్లాలనుంచి బియ్యము తెప్పించుకొను అవసరములేకుండా. యీ జి. బి. యి 24 నాటుట విషయము తగు ప్రచారము కలుగజేయవలసినదిగా జిల్లా ఫుడ్ కమిటీ సభ్యులందరు కోరబడు చున్నారు. అలాగే యీ మధ్య యేర్పడిన తాలూకా ఫుడ్ కమిటీలు యీ విషయము గ్రామములలో తెలియజేసి ప్రచారముచేసి, ఎక్కడెక్కడ నీటివసతులు వున్నవో, అట్టిచోట్ల యీ జి. బి. యి 24 నాటు విషయము ప్రయత్నములు చేయవలసినదిగా కోరబడిరి.

—మా. ప్ర. వి.

కందుకూరుతాలూకా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

జిల్లాబోర్డుకు కాంగ్రెసు అభ్యర్థులసెలెక్షను జిల్లాసెలెక్షన్‌బోర్డుకు సలహా యిచ్చుటకు కందుకూరు తాలూకా కాంగ్రెసు కార్యవర్గసమావేశం. 24-7-49 తేది రాత్రి 8 గం సింగరాయకొండలో జరుగునని, సభ్యులందరు హాజరుకావలసినదిగా అధ్యక్షుడు సర్వోత్తమ రాయస్వామిగారు. కోరుచున్నారు.

సింగరాయకొండలో మిడిలిస్కూలు

జిల్లాబోర్డు మిడిలిస్కూలు 24.7.49 తేది కలెక్టరు మలయప్పన్ గారు ప్రారంభిస్తారు.

పల్లెటూళ్లు
(5 వ పేజీ కొరవ.)

నిడిగుంటపాలెం

కెమరాకని అమృత పర్వ వ్రాయగా వచ్చిన వి. పి. కి. 10 రూ చెల్లించి విప్పిచూడగా తాలక్సు, పులగరము మొదలగు యిత్తడి వస్తువులు నాలుగైదుండినవి. మైనమూర్తిం కెమెరా అని వ్రాసివుండినది. కాంగ్రెసు హయాంలోనూడా యింతటిమోసమా? నావలెనే ఎవ్వరూ మోసపోకుందురుగాక —డి. కోటయ్య.

నాయుడు పేట

తే 24-6-49 దిన రామతీర్థ వాయుర్వేద చికిత్సాలయం ధన్వంతరిపూజతో ప్రారంభమైంది. పురప్రముఖుల నేకులు హాజరైరి. —ఆర్. అర్జప్ప.

వెలిగండ్ల

శ్రీరామ రైతుసంఘ కార్యవర్గసమావేశం 21-6-49 తేదిన జరిగింది. 15 సంఘండి ప్రభుత్వానికి వరాలో వున్న వెంగుళ్ళూరు — చీతారాంపురం; వెంగుళ్ళూరు — గుడిపాటిపల్లెరోడ్డును వెంటనే నిర్మించాలని, పంచాయతీ ప్రాతినిధ్య సత్వరం ప్రారంభించాలని, కొత్తకనుమనెల్ల మను యిన్స్పెక్టరు చేయించి, అమలుపరచాలని, యాదిరాజుకు నిర్ణయించిన 100 బండిపట్టాలను వెంటనే యిప్పించి రైతులయిబ్బందులను తీర్చాలని తీర్మానించారు. —కార్యదర్శి.


జమీన్ రైతు చందాదారులు కాబోవు వ్రాయునపుడు చందా నెంబరు తెలుపవలెను.

నెల్లూరుజిల్లా హిందూమహాసభ ప్రకటన

నెల్లూరు జిల్లాబోర్డుఎన్నికలు

(1) అఖిలభారత హిందూమహాసభ రాజకీయపార్టీగా, ఆర్థిక కార్యక్రమముతో, దేశసేవకు బెలువడినది. (2) నెల్లూరుజిల్లా హిందూమహాసభవారు నెల్లూరు జిల్లాబోర్డు రాబోవు ఎన్నికలకు, అభ్యర్థులను నిలుపనున్నారుగనుక అభ్యర్థులపేర్లను పై సభవారికి రు 10—0—0 రుసుంతోటి తే 31-7-49 దిలోగా పంపవలసినదిగా కోరుచున్నాము. (3) లంచగొండి అని, బ్లాక్‌మార్కెట్ చేసేవారని, సిఫార్సులనివేవారనే పుకారుకూడ తమ పేరటికి అస్పదము దరనే వ్యధచిత్తముగలవారే, వారిపేర్లను పంపగోరుచున్నాము. (4) ఎన్నికలయిన తర్వాత వ్యక్తులవల్ల అపకారము జరిగినయడల, వారి పదవినన్నా లేక వారు పుంచు పూరినన్నా వదలుకోవలసిన పరిస్థితులు దేశమున వున్నవని ఖండితముగా తెలుసుకోవలసినది.


కె. బిందుమాధవరావు — ఉపాధ్యక్షుడు.
నెల్లూరుజిల్లా హిందూమహాసభ, ఆచారివీధి — నెల్లూరు.



శాస్త్రీయమైన
భృంగామలకతైలం
కల్యాణశమము — నెల్లూరు

~ధాతువృద్ధికి~~~~~~
★ ఆనందరసాయనము
★ సీసా 1-కి రు 5-0-0 లు
సి- ఆర్- గోపాల్ బ్రదర్సు.
ట్రంకురోడ్డు — నెల్లూరు

ప్రఖ్యాతి చెందిన
లక్ష్మీ సుగంధ
వక్కపొడి



అన్నిచోట్ల దొరుకును
లక్ష్మీ ఫీటల్‌నట్ వర్క్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు
కన్సెలు పోటికేసి యివ్వబడును—

గూడూరులో ఆదివాసి హాస్టల్ ప్రారంభోత్సవం

ఈ నెల తే 17 ది ఉదయము 10 గంటలకు గూడూరుడివిజన్ ఆదివాసులహాస్టలు గూడూరులో ఉమ్మడి కాటేజి ఇండస్ట్రీస్ కోఆపరేటివ్ సొసైటీ కట్టడమున గాంధీమహాత్ముని పేరట ప్రారంభింపబడింది. జిల్లాకలెక్టరు శ్రీ మలయప్పన్ గారు ప్రారంభోత్సవంబును నంగీకరించి అనివార్య కారణములవల్ల సమయానికిరాజాలమికి ఆ కార్యమును గూడూరు సబ్ కలెక్టరు మేజర్ యం.టి. రాజారాం ఐ. ఎ. యస్. గారు నిర్వర్తించారు.

గూడూరు సబ్ కలెక్టర్ గారి సతీమణి శ్రీమతి రాజ్యలక్ష్మమ్మగారు సభకు అధ్యక్షతవహించారు.

రాజ్యలక్ష్మమ్మగారు తమ తొలి పలుకుల్లో వనోజన కోటింగుసమయం వస్తున్నందున వెనుకబడివున్న తరగతులవారికంతా విద్యఅవసరమని, ప్రభుత్వం యిప్పుడు వారికి విద్యనివ్వటాని తలపెట్టివున్నదని, కావున యీ సదవకాశమును సద్వినియోగం చేసికోవాలని, జిల్లాలో యీనాటి హాస్టల్సు తక్కువకాబట్టి యీకార్యం తలపెట్టినందుకు సంతోషంగున్నదని తెలిపిరి.

తర్వాత శ్రీ రాజారాంగారు తన ప్రారంభోపన్యాసంలో ప్రస్తుతం ప్రభుత్వము తలపెట్టిన పద్ధతిలో యీ వెనుకబడ్డ తరగతులు పది సంవత్సరాలకు అదృశ్యమై పోతాయని, యీ తక్కువ-యక్కువ తరగతుల విభజనంతా బ్రిటిషువారి కల్పనేగాని, పూర్వము వుండినవికావని, పూర్వము ప్రజలంతా కలసి తమకు యిష్టమైన రాజును వుంచుకుంటూ వుండేవారని, ఆరోజులు యిప్పుడు వచ్చినవికావున ఆ కార్యములో తెలివిగలిగి వుండుటకు ప్రజలందరకు విద్యగలిగి వుండాలనిచెప్పిరి. వీరికి తెలుగురాదు. ఐనప్పటికి ఆ వచ్చీరానితెలుగులో వినభావమును సాహసించి ఉత్సాహంతో ఎరుకపరచడం చాలబాగుండినది.

తర్వాత హాస్టలుకార్యదర్శిని వక్కా రంగనాయకమ్మగారు తన నివేదికను క్లుప్తంగా వినిపించిరి. యీనాడివారి సాయమునకు వెన్నెలకంటి రాఘవయ్యగారు ప్రథమంలో తలపెట్టి నెల్లూరున హాస్టలును యేర్పాటుచేసి యిప్పుడు ఆసంస్థను అభివృద్ధి చేయుటకై ప్రతి డివిజనులోను డివిజనల్ హాస్టలును యేర్పాటు చేయుచున్నారు. కావున దీనికి యెల్లరు సాయపడాలనిరి.

గుర్జాటి సుబ్రహ్మణ్యంగారు మాట్లాడుచూ: యీసంస్థ- యీకార్యము యే ముఖాకు సంబంధించిందికాదు. అడ్రెసు లేని యీకులాన్ని ఉద్ధరించండి. వెన్నెలకంటి రాఘవయ్యగారికృషి నేడు ఫలించి యీహాస్టల్సునుండి ఉన్నతవిద్యనభ్యసించే విద్యార్థులు తయారయ్యారు. కాని ప్రభుత్వము సహాయపడుతుందని ఆశలేదు. కాగితాలు ఆఫీసుల్లో కిందకిందనే తిరుగుతుంటాయి, పైకిపోవు. స్వరాజ్యం వచ్చిందికాని ప్రభుత్వంమారలేదు. ఆ పాతమిమనే! ఈవిషయం అప్రస్తుతం. కాన వదిలేస్తాను. ఈహాస్టలుకు ఉపగ్రహ—బాలగ్రహ—సన్నిపాతాలు లేకుండాచూచి అందరుకాపాడండిఅని కోరిరి. తర్వాత లూతిరుమున్న గువారు మాట్లాడిరి.

అధ్యక్షురాలు తన తుదిపలుకుల్లో: హాస్టలును గ్రాంటుదక్కేవరకు కాపాడమని పౌరులనుకోరిరి.

సభ సమాప్తసమయమున రవీంద్రుని ప్రార్థన గీతమును అధ్యక్షురాలు నిండుహృదయముతో ఎలుగెత్తిపాడింది. ఎంతో మనోజ్ఞంగావుండింది. ఇటువిద్యార్థ్యాన్ని చేసిన ప్రభుత్వం మాటలం. ఒక ఉన్నతోద్యోగిధర్మపత్ని - ప్రజల సభ కధ్యక్షతవహించి వందనసమర్పణలో జాతీయ గీతాన్ని అందరికన్న మిన్నగా తనుపాడి యిలవలచేత పఠింపించింది. ఆదర్శరాలు - నిజమైన రాజ్యలక్ష్మి - గూడూరు సబ్ కలెక్టరు సతి.

జయహే. జయహే. జయహే.

భారత — భాగ్య — విధాతా!

—— మా ప్ర. వి.

ఎలక్ట్రిసిటి అవసరం

[10 వ పేజి కొరవ]

తయారు చేయబడుతోంది. స్కాట్లాండులో జనాభా చాలతక్కువ. ఆదేశమంతయు పర్వతమయము. అటువంటి దేశంలో జలాశ్రయాలు ఏర్పరచి, అచ్చట విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయుచున్నారు. ఈ విధంగా గ్రాంపియన్ స్కీములో లక్ష యూనిట్ల విద్యుచ్ఛక్తి తయారవుతోంది. ఈ శక్తి నుపయోగించి ఫోర్టు విలియమ్సువద్ద ఎల్యూమినియం తయారు చేయుచున్నారు. ఈ ప్రాజక్టులో చాల కష్టమైన పనులు చేయవలసి వచ్చినవి. ఆ దేశంలో ఎత్తయిన బెన్ నెవిస్ పర్వతంలో 18 మైళ్లు పొడుగు సొరంగం ఒకటి త్రవ్వవలసి వచ్చింది. ఇంత కష్టమైనపనికి పూనుకొని దానిని పూర్తిచేశారు. గ్లాస్గో పట్టణానికి విద్యుచ్ఛక్తిని సప్లయిచేయుచున్న గాలోవేస్కీము కూడ ఇటువంటిదే. ఈ స్కీములో ఉత్పత్తియగు విద్యుచ్ఛక్తి చాల తక్కువ, ఐనప్పటికి 10, 12 మైళ్ళ పొడవైన చిన్నవదులు కడ్డముగా డాములు కట్టవలసివచ్చింది. ఎలాగైతేనేమి డాములన్నింటిని కట్టడంవల్ల ఆ దేశానికి వరప్రసాదమైనది.

విద్యుచ్ఛక్తి విలువ అనంతమని ప్రజలుగ్రహించారు. అందుచేత స్కాట్లాండులో ఎన్నో స్కీములు పరిశోధనలోనున్నవి. కొన్ని నిర్మాణంలో కూడ కలవు.

రష్యా ఔన్నత్యానికి కారణం

రష్యాదేశంలో డ్నీపర్ ప్రోయివద్ద విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయుటకు ఒకడాము కట్టారు. అచ్చట 6 లక్షల యూనిట్ల విద్యుచ్ఛక్తి తయారవుతోంది. ప్రస్తుతము రష్యాయొక్క ఉన్నతస్థితికి ఈ విద్యుచ్ఛక్తియే కారణము.

స్విట్జర్లాండు, స్వీడెనులు చాల చిన్న దేశములు. వాటి జనాభా చాలతక్కువ. స్వీడన్ మొత్తం మీద 60 లక్షల జనాభాకంటె ఎక్కువలేదు. అయినప్పటికి మనకు కావలసిన వస్తువులలో చాలవరకు అచ్చటనే తయారగుచున్నవి. అచటి ప్రజలు అత్యున్నత స్థితిలోనున్నారు. స్విట్జర్లాండులో విద్యుచ్ఛక్తి చాల విరివిగానున్నది. ప్రజలందరికిని దాని విలువ తెలియును. దానిని వారు తెల్లబొగ్గుఅని పిలుస్తారు.

ఇక మనదేశం సంగతి. మనదేశంలో బొగ్గు తక్కువ, నూనెగనులు లేవు. విద్యుచ్ఛక్తిమాత్రము చాలవరకు ఉత్పత్తి చేయవచ్చును. ఇది మిగిలిన దేశాల్ని చాల భాగ్యవంతముగా చేసింది. మనదేశంలో 400 లక్షల యూనిట్లు విద్యుచ్ఛక్తి తయారు చేయవచ్చునని అంచనావేయబడింది. ఇంతవరకు 6 లక్షల యూనిట్ల మాత్రమే తయారు చేయుచున్నాము.

మనదేశం

400 లక్షల యూనిట్ల విద్యుచ్ఛక్తిని తయారు చేస్తే మనదేశాన్ని ఎంతో అభివృద్ధికి తీసుకొనిరావడానికి ఎన్నో అవకాశాలున్నాయని తేటతెల్లమవుతుంది. అన్ని విధాలా సమగ్రమైన పరిశోధనలు, అతి త్వరితముగ నిర్మాణము లున్నా కావాలి.

నీటిశక్తి, విద్యుచ్ఛక్తి అనునవి పర్యాయపదాలు. విద్యుచ్ఛక్తి మానవునికి అతి ఉపయోగకారియగు సేవకునివంటిది. దానిని తగురీతిని పోషించి, ఉపయోగిస్తే, అది మనకు అన్ని విధాల సహాయకారి అవుతుంది. కృష్ణా, గోదావరి నదుల కడ్డముగా డాములుకట్టి జలాశ్రయము లేర్పరచి, ఎంతో విద్యుచ్ఛక్తిని తయారుచేయడానికి అవకాశాలు చాలవున్నాయి. ఈ నదుల కిరుప్రక్కలను సారవంతములైన భూములు వేలకొలది గలవు. నదీ ప్రవాహాన్నుంచి విద్యుచ్ఛక్తిని తయారుచేసి, ఆ శక్తితో, ఆ నీటినే ఎత్తయిన ప్రదేశాలకు పంపుచేయాలి. అప్పుడు ఎటుచూచినా దేశమంతా భాగ్యంతో తులతూగుతూ ఉంటుంది. ఈ విధంగాచేస్తే ఇవి రాయలసీమ భూములు, కృష్ణా గోదావరి భూములు అని విచక్షణచేయుటకు వీలుండదు. అన్ని భూములు ఒకే విధమున సస్య సంవృద్ధములై దేశమంతా సుభిక్షమైపోతుంది. ఈ విధంగా దేశాన్ని సుభిక్షం చేయుడానికి ఈ తరమువారమైన మనము పూనుకోవాలి. చాల కష్టపడి పనిచేయాలి. అప్పుడే నీటిలో శక్తిగలదని మనము చెప్పేమాటల్ని ప్రజలు నమ్ముతారు.

జై హింద్.

['రాష్ట్రసమాచారం' సౌజన్యముతో]

——

చిత్రజగత్

(3 వ పేజి కొరవ)

ప్రజల జీవితం, ఇందులో ఒక్క దృశ్యమైనాలేదు. ఉన్నంతలో సామాన్య జనం కథను అనుసరించలేక పోతున్నారు గనుక నిష్ప్రయోజనం-

ఏ విషయమేలా వున్నా ఇందులో నటించిన క్రొత్త నటులు, ఉమేష్ శర్మ పున్నమాంసలను అభినందించితీరాలి. మనోమోహన్ కృష్ణ, కేశవరావు నాత్, పరశురాంలు ప్రతిభతో నటించారు. ఫొటోగ్రఫీలో విశిష్టతవున్నది. శబ్దం అంత ఉత్తమస్థాయిలో లేదు. మంచిఆర్టు సంగీతంలో గొప్పదనం కనిపించటంలేదు.

వాస్తవికతకు దూరమైన అప్నాదేశ్ స్వప్నాదేశ్ గానే నిలిచిపోతుంది.

ఈ పిక్చరు చూశాక మన తెలుగు చిత్రాలు, రైతుబిడ్డ, రాతిల్లాడు, ద్రోహి, ఇటువంటివిహిందీ చిత్రాలకే విధంగా తీసిపోవని, ఆంధ్రులకు పట్టి సిటీ చేతగాకపోవటమే లోపమని యిటుకప్పుతుంది.

అప్నాదేశ్ వ్యాపారదృష్టితో తీసిన చిత్రమేగాని, ఏవిధంగానూ ఆ భుక్త దయ చిత్రం అనిపించుకోలేదు. బ్లాక్ మార్కెటు చేసేవాళ్లను ఆట్టేశేవాలు, ఆ భక్త దయ మని ఎంచేవాళ్లకు జైహింద్.

—ఎ. ఎస్. రావు

——

ప్రకటన

పెద్దాపురం డి॥ ము॥ కోర్టులో

O. S. 327 of 27 E. P. 290 of 48

మదురాపంతుల వెంకటాద్రిగారు —వాది.

అరివ పెదరామారావు —ప్రతివాది.

తూర్పు గోదావరిజిల్లా పిఠాపురం సబు డి॥ 1. భోగాపురం గ్రామంలో ప్రతివాదితాలూకు జమీందారీ జరాయితీ నం.70పట్టా చెరువులోపల దేవడిభూమి యం. 5-0 లలో దక్షిణంవయిపు యం. 2-50 ట్లు 2. ప్రతి డిటో పట్టా దాఖలా కొడ్డు వారపల్లం యం. 1-50 ట్లు 3. ప్రతిడిటో పట్టా దాఖలా చింతకోవడి అనే పేరుగల పల్లం యం. 2-0 లు 4. ప్రతి డిటో పట్టాదాఖలా మాలలంక అనే పేరుగల పల్లం 0-75 ట్లు వెరశి యం 6-75 ట్లు. భూమి *13-9-49* తేదికి వేలంకాబడును. కావలసినవారు పాట పాడుకోవచ్చును. పూర్తి వివరములు వాది ప్లీడరు గారి ఆఫీసులోను, నాజరుగారి ఆఫీసులోను, తెలుసుకోవచ్చును.

అల్లమరాజు విశ్వనాథం.

వాదితరపు - అడ్వకేటు.

నోటీసు

నెల్లూరు గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు ఆస్పత్రిలో ఫార్మసిస్టుగా పనిచేయుటకున్నూ, కంపౌండర్ల ట్రెయినింగు పొందుటకున్నూ, దరఖాస్తులు జిల్లా డాక్టరుగారికి వెంటనే పంపుకొనవచ్చును. వివరములకు జిల్లా డాక్టరుగారికి వ్రాసిన తెలియనగును.

నెల్లూరు,
15.7.49

(Sd.) ఎ. త్యాగరాజ్
జిల్లా మెడికల్ ఆఫీసరు.

కోరంగపురం డి॥ ము॥ కోర్టులో

S. C. No. 88 of 49.

పూల మునుసామినాయుడు —వాది.

యిలుపూరు చేరిలో వుండు (1) గంగడు (2) నరేసుడు ... —ప్రతివాదులు.

వాది ప్రతివాదులవల్ల బాండు బాపత్తు రూ 150-0-0 లు రాబట్టుకొనుటకు దావా వేసి ప్రతివాదులు హాజరు కాగలందులకై 26-7-49 తేదికి వాయిదావేయబడివుంటున్నది.

—యం. యస్. రామమూర్తిఅయ్యర్,
అడ్వకేట్.

శ్రీ సీతారామ యింజనీరింగ్ వర్క్సు & సామిల్స్

శెట్టిగుంటరోడ్ — స్టోన్‌హవుస్‌పేట, నెల్లూరు

మా మిల్లువద్ద అన్ని జాతుల ప్రాములు - కొయ్యలు కోరనప్రకారము మైజాలకు సరసమైనధరలకు - వెంటనే మిషనుపై కోసి యివ్వబడును. కార్పెంటరు పనులు - లేతుమిషన్లమీద టర్నింగుపనులు శుద్ధముగను - సరసముగను - అనుభవంగల పనివారలచేత చేయించి యివ్వబడును. సకాలములో యివ్వగలము. మిషనరీ - లారీ - మోటారుసామానులకుగూడా ఎలక్ట్రిక్ వెల్డింగు పనులు చేయబడును. ఆయిలు యింజనులు పూర్తిగా రిపేరుచేసి - సమర్థులైన ట్రయలుచేసి యివ్వగలము. రైసుమిల్లులకు సంబంధించిన పెద్ద ఆయిలు - క్రీమ్ - గ్యాస్ యింజనులు రిపేరుకావలసినను మాకు తెల్పిన యింజనులకు హోటళ్లకెచ్చి రిపేరుచేసి ట్రయలుచేసి యివ్వగలము. ట్రస్సులు - సిమెంటు ప్లాటులకు కావలసిన కమ్మీలకు వెల్డింగుతో తయారుచేసి యివ్వగలము. పెనులు - కండులు - మొదలగు రకములు చౌకరకముల మిల్లులో పప్పులుచేసి యివ్వగలము—


నెల్లూరులో
ఇండ్లస్థలం అమ్మకము
★
నెల్లూరు శ్రీనివాస అగ్రహారములో 74½
అంకణముల ఇండ్లనివేశము విక్రయింపబడును
గాన, కావలయువారు ఈ క్రింది అడ్రసుకు
వ్రాయవలెను.
కొండ్లి వెంకటప్పయ్య,
మాగుంట లేఅవుట్,
నెల్లూరు - నెల్లూరుజిల్లా.



డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు
చేయబడి యున్నవి. దేనిని ఆర్డరు యిస్తే
వెంటనే చేసి యివ్వబడును.

జీవాంజన్



అన్ని జబ్బులకు
మెప్పుంకు
జీవాంజన్
JEEVANJAN LABORATORIES LTD.
MADRAS 14
SOLE AGENTS
K. K. PILLAI & CO.
MADRAS 14

గనోక్యొర్
అన్ని సెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

మాగాణి మెట్టవేలం

★

నెల్లూరు సబ్ కోర్టులో

O. S. 171 of 46 E. P. 235 of 48.

పల్లెమల్లు కోటులురెడ్డి వగైరా —వాద్లు.
(11) యాతిమొక్కల రామచంద్రప్ప
నాయుడు వగైరా —ప్రతివాద్లు.

యీ నెంబరు 11-వ ప్రతివాదికి తాలూకు పెద్యూలు దాఖలాస్థిరాస్థి తే 12-9-49 దిన నెల్లూరు జిల్లా కోర్టువద్ద బహిరంగముగా యేలము వేయబడును.

—షెడ్యూలు—

నెల్లూరుజిల్లా ట్రిపర్ డిస్ట్రిక్టు యిలాకా కోట సబ్ రిజిష్టరులో చేరిన గూడూరుతాలూకా కొండాపురం గ్రామంలో యీ నెంబరు 11-వ ప్రతివాదికి హక్కు భుక్తములుగల స్థిరాస్థివివరం:—

నె 131 వ పట్టా జమీన్ మాగాణి సర్వే

నె 83/1	య 1.74 ట్లు	శిస్తు రు	13-14-0
డిటో నె 84/2	య 0-43 ట్లు	శిస్తు రు	3 - 7-0
డిటో నె 81/5	య 0.12 ట్లు	శిస్తు రు	1 - 0.0
కల్లు	య 2-29 ట్లు	శిస్తు	18-5-0

డిటో మెట్ట ములం సర్వే నె 82/2 య 0.73 ట్లు శిస్తు రు 3-11-0 లు.

మాగాణి య 2.29 ట్లు పర్యారుపాటు రు 1145/-
ములం య 0-73 ట్లు పర్యారుపాటు రు 365/-

కోడూరు వెంకటరమణారెడ్డి,
వాదుల తరపు అడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No 643 of 48.

అయితా శ్రీరాములు శెట్టి —వాది.
యీశ్వరవాక వెంకట్రాఘవరెడ్డి - బురదగాలి - కొత్తపాలెం —ప్రతివాది.

యీ నెంబరువాది మీపై ప్రాంశరినోటు తా॥ అసలుఫాయిదాలు రాబట్టుకొనునిమిత్తం దావా తెచ్చుకొనియున్నందుకుగాను నోటీసు నిమిత్తము తే 25-7-1949 దికి వాయిదా వేయబడివున్నది. సదరువాయిదాకు మీరు హాజరుకాకపోయిన మీ పరోక్షమందు తీర్మానించబడును.

—ఆర్. వి. కృష్ణమూర్తి - వాదిప్లీడరు.

కనిగిరి డిస్ట్రిక్టుమునసబ్ కోర్టులో

అసలు నెం 27 / 1949 రు.

కొత్తూరు శ్రీరాములుశెట్టిఫర్ కంపెనీ —వాది.
(1) తుమ్మ లక్ష్మయ్య
(2) పువ్వాడ రాఘవాట్లు —ప్రతివాద్లు.

షెడ్యూలుప్రకారము రు 351-12-6 లు దావా ఖర్చులు రాబట్టుకొనుటకుగాను వాదులు మీపైన యీదావా చేసియున్నారు. ఇందువిషయమై మీ కేమైనా ఆక్షేపణ ఉన్నయెడల తే 30-7-49 ది పగలు 10 గంటకు యీ కోర్టువారియెదుట హాజరై తెలుపుకోవలసినది.

—చరగంటి నరసింగరావు - వాదివకీలు.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో

అసలు నెం 83 / 49 రు.

విక్రం అక్కయ్య ... —వాది
అనంతు ఆదెయ్య వగైరా —ప్రతివాద్లు.

4 ప్రతివాది పూసపాటి మణిభూషణాచారిగారికి: యీ నెంబరున వాది ఫలనష్టము రూ 150/- లు రాబట్టుకొనుటకు దావా వేసియున్నాడు. గాన తే 29-7-1949 దిన పగలు 11 గంటకు కోరుకు హాజరై ఆక్షేపణలున్న తెల్పుకోవలసినది.

—శివగవరపు సత్యనారాయణ
వాది అడ్వకేటు.

—జమీన్ రైతు—

సాలుచందా	రు 8-4-0
విడిపత్రిక	0-2-0

ఎలక్ట్రిసిటి అవసరం

[2 వ పేజీ తరువాత]

నీరు, 'క' అడుగుల ఎత్తునుంచి క్రిందకు పడినచో, 'అ' ను 'క' తో గుణించి, 15 తో భాగారించినచో, ఆనీటి పతనము వలన ఉత్పత్తి యగు విద్యుచ్ఛక్తి యూనిట్లలో తెలియును. మాచ్ ఖండ్ జలపాతములో దాదాపు 2,000 ఘనపుటడుగుల నీరు సెకండుకు ప్రవహిస్తుంది. అచట నీరు 800 అడుగుల ఎత్తునుంచి క్రింద పడుతోంది. ఈ పైచెప్పిన లెక్క ప్రకారం 106,000 యూనిట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కావాలి. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువారి లెక్క ప్రకారం. 100,000 యూనిట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తయగుచు. ఈ రెండు లెక్కలు దాదాపు సమానమే.

మచ్ ఖండ్ లో ప్రవహించు నీరు తక్కువ. జలపాతపు ఎత్తు చాల యెక్కువ. కొన్నిచోట్ల ఎక్కువ నీరు ప్రవహించును. ఎత్తుమాత్రము తక్కువగా యుండును. మెట్టూరులో సెకండుకు 5,000 ఘనపుటడుగుల నీరు ప్రవహిస్తుంది. ఎత్తు 135 అడుగులు మాత్రమే. ఈ విధంగానే రామపాదసాగరంలోకూడ విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి సెకండుకు 16,000 ఘనపుటడుగుల నీరు ప్రవహించవలెనని అంచనా వేయబడింది. ఎత్తు 70 మొదలు 120 అడుగుల వరకు ఉండును.

కృత్రిమ జలపాతాలు

నీటి శక్తి వలన విద్యుచ్ఛక్తి తయారుచేయుటకు, ప్రవాహమున కడ్డముగా డాముకట్టి జలాశయము ఏర్పరచి అచ్చటినుండి నీటిని నదిభూగర్భములో నున్న యంత్రములకు పంపుట రెండవ విధానమని చెప్పియున్నాము. ఈ విధానమువలననే ప్రపంచములో చాలాచోట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయబడుచున్నది. ఈవిధానము ననుసరించి విద్యుచ్ఛక్తిని తయారుచేయుట మనదేశములో ఇంకా అభివృద్ధికి రాలేదు. ఈ విధానము ననుసరించి పనులు చాల కాంక్షను చేయబడ్డవి. కొన్ని పరిశోధనలో నున్నవి. పంజాబులో భాక్రా ప్రాజెక్టులోను, బెంగాలులోని దామోదరలోయ ప్రాజెక్టులోను, ఒరిస్సాలోని హీరాకుడ్ ప్రాజెక్టులోను, విద్యుచ్ఛక్తి ఈ విధానమును అనుసరించి తయారు చేయుదురు. ఈపనులన్నియు కాంక్షను చేయబడ్డవి.

ఇటువంటి పనులు పాశ్చాత్య దేశాల్లో చాల చేశారు. అచ్చటి పనులు చాల గంభీరమైనవి. వాటివలన ఫలితములుకూడ చాల అద్భుతము. వీటి వలన ఆ దేశములు అత్యున్నత స్థితికి వచ్చాయి.

అమెరికా ఆధిక్యత

అమెరికా సంయుక్త రాష్ట్రాలలో జరిగిన పనులనుగురించి చెప్తాను. అమెరికాలో పశ్చిమమున వర్షపాతము చాల తక్కువ. కొన్నిచోట్ల సంవత్సరానికి 12 అంగుళాల వర్షంకూడ పడదు. కాని అచ్చటి భూములు చాల సారవంతమైనవి. ఈ ప్రదేశాల్లో కొలంబియానది ప్రవహిస్తోంది. అగాధములో పుష్కలమైన నీరు ప్రవహిస్తుండగా, సారవంతమైన భూమి ఎత్తుననుండి, నీటి కొరకు దిక్కులుచూస్తూ, బీడుపడిపోవడం చాల శోచనీయమైన విషయము.

ఈ పరిస్థితుల్ని ఎలాగైనా తొలగించాలని అమెరికాలోని ఇంజనీర్లు పట్టుబట్టారు. "గ్రాండు కూలీ" అనే పెద్దడాముకు కట్టారు. దీని కట్టడానికి విరివిగా ధనము వ్యయము చేశారు. ఈ డాములో మెట్టూరు డాముకు వాలు కట్టు. రామపాదసాగర డాముకు ఒకటి న్నర కట్టుగల కాంక్రీటు ఉపయోగించారు. ఈ డాము కట్టడంలో చాల క్లిష్టపరిస్థితులేర్పడ్డాయి. వీటన్నిటిని అమెరికను ఇంజనీర్లు ధైర్యంతో ఎదుర్కొన్నారు. కొద్దికాలంలోనే 550 అడుగుల ఎత్తైన ఒక జలాశయము ఏర్పడ్డది. ఇచ్చట 20 లక్షల యూనిట్లు విద్యుచ్ఛక్తి తయారుచేస్తున్నారు. మనదేశం మొత్తంమీద 5 లక్షల యూనిట్ల విద్యుచ్ఛక్తి మాత్రమే ఉన్నదంటే, గ్రాండుకూలి డాము ఎంతగొప్పదో ఊహించగలము. ఈ విధంగా తయారైన శక్తిలో కొంత భాగము నదిలోని నీటిని 3, 4 వందల అడుగుల ఎత్తుకు పంపుచేసి అచ్చటిభూముల్ని సాగుచేయుటకు ఉపయోగ పడుతోంది. ఈ విధంగా 10 లక్షల ఎకరాలభూమిని సాగు చేస్తున్నారు.

మనంకూడా పూనుకోవాలి

ఈ విధానం చాలా గమనింపదగ్గది. దేశ దారిద్ర్యము తొలగిపోవాలంటే ఇటువంటి పనులు చేయడానికి ధైర్యంతో పూనుకోవాలి. సారవంతమైన భూమిఉంటూఉంటే ఎలాగోలాగ ఆ భూమికి నీటిని సరఫరా చేయాలి. రాయలసీమభూముల్ని పరిశోధించి సారవంతమైన భూములకు కృష్ణానీరో, పెన్నానీరో, లేక దగ్గరలోనున్న యే నదినీరైనాసరే పంపుచేయాలి. అప్పుడే రాయలసీమ సౌభాగ్యము కృష్ణా, గోదావరి జిల్లాలతో సమానమౌతుంది. మన రాష్ట్రంలో మన జీవితమునకు అవసరమైన లైట్లు మొదలగునవి కల్గించడమే కాకుండా, మెట్టభూములకు నీటిని ధారాళంగా సప్లయిచేయడంలో మనకు ఎలక్ట్రిసిటీ చాల తోడ్పడవలసిన అవసరం చాలవుంది.

గ్రాండు కూలి డాముకు 400 మైళ్ళ దిగువున బొన్నవిల్లి డాముకట్టారు. అచ్చట 5 లక్షల యూనిట్ల విద్యుచ్ఛక్తి తయారవుతోంది. నీటిశక్తియొక్క గొప్పతనాన్ని అమెరికావారు బాగుగా గ్రహించారు. అందువల్లే అమెరికా అధ్యక్షుడు ట్రూమను కొలంబియా నదికడ్డంగా డాములుకట్టి విద్యుచ్ఛక్తి తయారుచేయాలని సంకల్పించారు. చిన్న నదుల కడ్డముగా డాముకట్టి విద్యుచ్ఛక్తిని తయారుచేయవచ్చును. అమెరికాలో కొలరెడో నదిగలదు. మన రాష్ట్రంలోని కావేరీనది ఆ నదికన్న 5 రెట్లు పెద్దది. అటువంటి కొలరెడో నదికడ్డముగా 74/6 అడుగుల ఎత్తుగల డాముకట్టి అచ్చట 16 లక్షల యూనిట్ల విద్యుచ్ఛక్తి తయారుచేయుచున్నారు. అనదికడ్డముగా చాల డాములుకట్టారు. ఇంకా కొన్ని కట్టనున్నారు.

అమెరికాలోని టి. వి. ఎ.ను గురించి చాల మంది విన్నేయుంటారు. దీనిలో టెన్నెసీనది, దాని ఉపనదులకు అడ్డముగా 23 డాములుకట్టారు. టెన్నెసీనది, మిస్సిసిపి నదికి ఉపనది. ఈనది కావేరినది అంత ఉంటుంది. కానిఈనది కడ్డముగా డాములు కట్టి 20 లక్షల యూనిట్ల విద్యుచ్ఛక్తి తయారు చేయుచున్నారు. అమెరికాయొక్క ప్రస్తుత ఉన్నతస్థితికి అమెరికాప్రజల ధైర్యసాహసములు, పట్టుదల కష్టపడి పనిచేయు గుణములే ముఖ్య కారణములనియు, ఆదేశముయొక్క సహజసంపద కాదనియు తెలియుచున్నది.

ఇంగ్లండులో జరుగుచున్న పని

ఇక, మన దేశంలో 12 వ వంతు విస్తీర్ణముగల ఇంగ్లాండులో విద్యుచ్ఛక్తి ఎట్లు ఉత్పత్తిచేస్తున్నారో చూడండి. అచ్చటి నదులు చాల చిన్నవి. కొన్నినదులు వేసవిలో చాలతక్కువగా ఉంటవి. సంవత్సరము పొడుగునా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయుటకు చాలినంత నీరు వాటిలోలేదు. అయి నప్పటికి, పెద్ద పెద్ద స్కీములు తయారుచేయబడి నిర్మింపబడినవి. వీటివలన ఉత్పత్తియైన ఎలక్ట్రిసిటీ

తరువాయి 9 వ పేజీలో—

నెల్లూరు వుబ్బళ్ళు

[కారవ]

ఎలక్ట్రిక్ తీగల అదిందర

దండు వారిపల్లిలో 5 తేది మధ్యాహ్నం 3-30 గంటలకు ఎలక్ట్రిక్ తీగ తెగిపోయి దాని వలన రామి కృష్ణయ్య, అతన్ని తప్పించబోయి పుస్తాకారి యిద్దరు చచ్చిపోయినారు. ఆ ప్రమాదం జరిగిన వెంటనే ఆ విషయం ఆఫీసులో తెలియజేయలేదు. ఆ విషయం తెలుసుకొని పవర్ హౌస్ ఫోర్‌మేన్ వెంకట్రెడ్డి వెళ్ళి చూచి వచ్చేవరకు ఆఫీసులో ఎవరికీ తెలియదు. ఆ విషయం తెలిసిన వెంటనే ఆఫీసు సూపరింటెండెంటు గారు ఆ విషయం తెలియజేయలేదని ఫోర్‌మేన్‌ను మందలించారు. ఆ విషయం తెలిసిన వెంటనే ఆఫీసు సూపరింటెండెంటు గారు ఆ విషయం తెలియజేయలేదని ఫోర్‌మేన్‌ను మందలించారు. ఆ విషయం తెలిసిన వెంటనే ఆఫీసు సూపరింటెండెంటు గారు ఆ విషయం తెలియజేయలేదని ఫోర్‌మేన్‌ను మందలించారు.

పాటిమట్టి కుంభకోణం

సర్వేపల్లిచుట్ట పాతకోట సుమారు 17 ఎకరాల పాడేళ్ళని మాటికెట్టారు యివ్. ఎ. అయ్యంగార్ తూపోతూ ఈయూరు బలరామకృష్ణారెడ్డిగారికి 10 సంలకు గ్రోమోర్ ఫుడ్ క్రింద కౌలుకిచ్చిపోయినాడట. అదిఎప్పుడూపాగుబడికిఉపయోగించేదిగూడ కాదు. కాని దానిలోని పాటిమట్టిని లప్టాయించడానికి చేసినఎర్పాటు యిది. ఆమట్టి సుమారు 2 లక్షల రూపాయల క్రయంచేస్తుంది.

దీనిలో మన మోపూరు మద్దుక్రిష్ణారెడ్డిగారు రాజకీయ బాధితులక్రింద తనకొడుకుకు కొంతయిస్థిరమనిదరఖాస్తుపెట్టడం, దాన్ని 'దొంగలదొంగలు వూర్లు పంచుకొన్నట్లు' ఆయిద్దరు రాజీపడడం జరిగింది.

మేనెల 30 తేది హరిజనదేశాదు మలయప్పన్ కలక్టరు సర్వేపల్లి పల్లెవ సందర్భంలో యీవిషయం విని దీన్ని రద్దుచేస్తానని చెప్పినాడట. పబ్లిక్ సొత్తును అపహరించడానికి ముందు కొచ్చినంత ధైర్యంతో, పబ్లిక్షు సాయపడడానికి ముందుకు రాలేదు ఏంకారణమోనో

ఈవిషయంలో కలెక్టరుకొక సలహా. వెనకటి వృత్తాంతములను రద్దుచేసి పేదవాండ్లభూములకు తలా కొంచెం పాటిమట్టి! వుచితంగా ఇవ్వడంమంచిది. తర్వాత మాయిష్టం.

చంద్రశేఖరం ప్రదర్శనం

మన హాస్యనట చక్రవర్తి డాక్టర్ చంద్ర శేఖరం రేపు 23 తేది టౌన్‌హాల్లో ప్రదర్శన యిస్తున్నాడు. అందరూ తప్పక తోడ్పడి ప్రోత్సాహం యివ్వవలసినవ్యక్తి.

త్యాగుడుకేసులు

ఇంటిసోదాలో 9 చీటూవుండలు దొరికినందున కోవూరు పాపల బసవయ్యను 4 తేది—

2 సీసాల సారాయి యింట్లోవున్నందున కోవూరు యాకసిరి వెంచలయ్యను 6 తేది—

29 చీటూవుండలు, ½ తులం గంజాయి వుంచుకొన్నందుకు కోవూరు మాచర్ల పీరసుబ్బయ్యను 7 తేది కోవూరు పార్కిలిబిషన్ పోలీసు అరస్టు చేసింది.

జేబు దొంగతనం

7 తేది బుల్‌బస్‌లో బుచ్చికి పోతున్న వైశ్య పిడయ్య కోటిలోని రు 57-7-0 లున్న పర్సును, ఆ బస్సులోనే ప్రయాణంచేస్తున్న నెల్లూరు కాటేపిళ్ళవారి అర్కాటి బజ్జాళం కొట్టే సెట్టుగా దామరపుదుగులో దిగిపోతుండగా, యింతలోపల వీరయ్యకలదెలుసుకొని, పనిగట్టి జగన్నాధంను పట్టుకరాగా అతనివద్ద ఆ పర్సు వుండినదట. అతన్ని బుచ్చిపోలీసులకుఅప్పజెప్పాను.

పై జగన్నాధమే 24-6-49 తేది రోజబ్బులో రు 15 లు దొంగిలించి, అరెస్టుచేయబడి, జామీనుమీద విడుదల చేయబడివున్న సంగతి మా పాఠకులకు యిదివరకే తెలుసు.

పరారీ

కోవూరు రైల్వే ఫీడర్సుకోర్డులోవున్న సెంట్రల్ రేక్ అనే కాఫీ హోటలు పాప్రయిటరు వాకాయణప్పాను అయ్యర్ 12 తేది అర్ధరాత్రి పరారయ్యాడు అతను ప్రిమియర్ బ్యాంకుకు రూ 1500 లు; పాలవాడికి, యితరులకు సుమారు 6000 బాకీ చెరబెట్టి వెళ్లాడని తెలుస్తున్నది.

అవి ఇవి

మునసబులు జిల్లాబోర్డుకు నిలవవచ్చునా అని కనిగిరి మునసబ్, బూకిల్ బోర్డు యిక్ష్వెట్టరుమ అడుగగా మునసబులు మాత్రం నిలవవచ్చునని యిచ్చిన వుత్తరపు వాక్యాలను యీ క్రింద పబ్లిక్ టిస్తున్నాము.

L. Dis. No 33072/48 28-6-49
కనిగిరి మునసబ్

బి. మాలకొండారెడ్డి గారికి

ఆ. ఓ. 1624 నవి 9-7-1949 ననుసరించి గ్రామమునసబులు (హెడ్ మెన్) జిల్లాబోర్డు, మున్సిపాలిటీ, పంచాయతీబోర్డు సభ్యులుగానీ, అధ్యక్ష, ఉపాధ్యక్షులుగాకాని నిలవదలచుకొంటే ముందుగాను, గెలిచినతర్వాత సభ్యత్వకాలములోను శలవు పెట్టవలెను. ఇతర గ్రామోద్యోగులును, నౌకరులు, నిలవదలచుకొన్నప్పుడు ఆ. ఓ. నె 1986 ది 2-10-1934 ప్రకారం రాజీనామా యివ్వవలసివుంటుంది.

—లోకల్‌బోర్డు ఇన్‌స్పెక్టరు.

శ్రీ కస్తూరీదేవివిద్యాలయం

పేదబాలికల విద్యానిధిక్రింద

వి రా ళా లు

(1) ఘంటసాల బలరామయ్యగారు (తన తనయ స్వర్గీయ అలివేలు జ్ఞాపకార్థం పేదబాలికల కీతాలు, పుస్తకాలక్రింద — రు 116 లు

(2) తిక్కవరపు రామకెడ్డిగారు — రు 116 లు

(3) చెరుకూదుల రామచంద్రయ్యగారు (తమ ఏర్పరచిన నిధిలో ప్రతి సంవత్సరంవచ్చే వడ్డీని, సంస్కృతం—లేక హిందీ—లేక సంగీతపు పేదవిద్యార్థినులకు — రు 120 లు

(4) టువ్ల్ కో-ఆపరేటివ్ స్టోర్సు లిమిటెడ్‌వారు రామగుండం ఫండ్‌లోనుంచి — రు 400 లు

(5) న్యూ ఇండియాఇంకు పూరన్ను వై. బి. రెడ్డిగారి వాగ్దానము సుమారు — రు76-12-0

పై దాతలకు మా కృతజ్ఞతాపూర్వక నమస్కారములు. ఇప్పటికే సంగీతం 1-కి 10 వేల రూపాయలలోటును భరించవలసివచ్చుటచే పేదపిల్లలకు కమిటీవారు ఏమాత్రం సాయపడలేకున్నారు. కావున పై విధంగా దాతలు యింకా ఎక్కువగా ముందుకువచ్చి సాయపడి పేదవిద్యార్థినుల విద్యకు తోడ్పడుదురని ప్రార్థన-

తిక్కవరపు రామిరెడ్డి.
అధ్యక్షులు.
రేబాల దశరధరామరెడ్డి.
కార్యదర్శి.
పొణకా కనకమ్మ.
సంస్థాపకురాలు.

పక్షవాతమునకు

PARALYSIS CURE (REGD)

మానుందుఅమోఘంగా పనిచేస్తుంది. ఆవ్యాధినుండి మిమ్ములవిముక్తులజేస్తుంది. దిగులుపడవలసినదేలేదు వారం రుందు రు 7-0-0

డాక్టర్ బొమ్మా కేశవుడు.

(పక్షవాతస్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

నందలూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 103 of 1918.

కాకి లక్ష్మీవరపారెడ్డి [వాది] కురుమంటపల్లె మజరా మద్దిశేటిగడ్డతాలూకు కిద్దవటం. —వాది కాకి రామిరెడ్డి కొమారుడు సోపిరెడ్డి (2) పెనగలూరు యల్లప్ప కొమారుడు రాముడు (3) కాకి రామిరెడ్డి కొమారుడు సోపిరెడ్డి (4) కాకిరామిరెడ్డి కొమారుడు నారాయణరెడ్డి

—ప్రతివాద్లు - (రిస్పాండెంట్లు)

1-వప్రతివాది కురుకుంటపల్లెమజరా మద్దిశేటిగడ్డతాలూకు కిద్దవటం 2-వప్రతివాది (వాకిఱ) పోలేరం మజరా యిసుకపల్లితాలూకు కిద్దవటం 3, 4 ప్రతివాదులు (వాకిఱ) నెల్లూరుజిల్లా ఆత్మకూరు తాలూకు కలువాయిగ్రామం నెల్లూరు డిస్ట్రిక్ట్ మునసుమకోర్టుఇలాకా 3, 4 ప్రతివాదులకు దావా నోటీసు దావాలో పార్టీలుగా చేర్చేనిమయం పెట్టిన పిటిషన్ పైన నోటీసున్నూ. యీనెంబరు వాది ప్రతివాదులపైన షెడ్యూలుదాఖలా భూమి పైన, వడ్డీభాగ్యమును రిడంప్షన్ నూటు దావా దాఖలుచేస్తూ సదరుదావాలో 3, 4 ప్రతివాదులను సదరుదావాలో ప్రతివాదులస్థానంలో చేర్చవలసినదిగాకోరి పిటిషన్, హైకోర్టులోదాఖలుచేయగా 3, 4 ప్రతివాదులకు యీదావా విషయమున్నూ, పిటిషన్‌లో పార్టీలుగా చేర్చేవిషయమున్నూ, యీపైన ఆక్షేపణవుంటే తే 29-7-1949 దిని హైకోర్టులో వాయిదావున్నది. ఆనాడు తెలుపుకోవలెను. —: షెడ్యూలు :—

శిద్దవటంతాలూకా కురుగుంటపల్లె పొలంలో యినాంతర్ 1308 వైకి 0-25 ట్లు పడమరదిశ.

ఆర్కాడు శ్రీపతిరావు - వాదిప్లీడరు.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో

O. S. No. 26 of 49

మూడాల నరసింహం ... —వాది.

పావుకోళ్ల కాశింసాహెబు (సాకిఱ) సీతారామపురం } —ప్రతివాద్లు.

వాదికేరటికి నీవు వ్రాసియిచ్చిన చేరెటరును బట్టి షెడ్యూలుదాఖలా ఆస్థిని కృత్రిమైనస్టాంపు మీద వుదయగిరి సబురిజిస్టరుఆఫీసులో రిజిస్టరు చేయించి యిచ్చులాగునను, అట్లా ప్రతివాది వ్రాయించి యివ్వనియెడల కోర్టువారు వ్రాయించి యిచ్చేలాగునను దావాఖర్చులు వాది - ప్రతివాది వల్ల రాబట్టుకోమలాగున వాది దావా దాఖలుచేసినందుకు నోటీసునిమిత్తం తే 29-7-49 దిని వాయిదా చేసియున్నారు. మీకేమైనాఆక్షేపణలున్న ఆ తేదిన పగలు 11 గంటకు పై కోర్టుకు హాజరుకావలెను. —: షెడ్యూలు :—

నెల్లూరు డిస్ట్రిక్ట్ ముదయగిరి సబురిజిస్ట్రేషన్ ఆఫీసుకు తూర్పున వున్న నెల్లూరు డిస్ట్రిక్ట్ ముదయగిరి సబురిజిస్ట్రేషన్ ఆఫీసుకు తూర్పున వున్న నెల్లూరు డిస్ట్రిక్ట్ ముదయగిరి సబురిజిస్ట్రేషన్ ఆఫీసుకు తూర్పున వున్న నెల్లూరు డిస్ట్రిక్ట్ ముదయగిరి సబురిజిస్ట్రేషన్ ఆఫీసుకు తూర్పున వున్న నెల్లూరు డిస్ట్రిక్ట్ ముదయగిరి సబురిజిస్ట్రేషన్ ఆఫీసుకు తూర్పున వున్న నెల్లూరు డిస్ట్రిక్ట్ ముదయగిరి సబురిజిస్ట్రేషన్ ఆఫీసుకు తూర్పున వున్న నెల్లూరు డిస్ట్రిక్ట్ ముదయగిరి సబురిజిస్ట్రేషన్ ఆఫీసుకు తూర్పున వున్న నెల్లూరు డిస్ట్రిక్ట్ ముదయగిరి సబురిజిస్ట్రేషన్ ఆఫీసుకు తూర్పున వున్న నెల్లూరు డిస్ట్రిక్ట్ ముదయగిరి సబురిజిస్ట్రేషన్ ఆఫీసుకు తూర్పున వున్న నెల్లూరు డిస్ట్రిక్ట్ ముదయగిరి సబురిజిస్ట్రేషన్ ఆఫీసుకు తూర్పున వున్న

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

శివాజి వక్కపొడి

రిజిస్టరు నెంబరు 102293

పరిణామశూలలకు
Gastric & Deuodenal Ulcers
దివ్యఔషధము



ఈవ్యాధిఆవిర్భవించిన శీర్షము అగునప్పుడు పీర్వదు మ. కడుపుకోప్పలు ఎన్నిసంవత్సరములనుంచి యుండినను, ఎంతపోడావు ప్పడించి యుండినను, ఏ వయస్సులో యుండినను గ్యారంటీగా 100-నూరుకేసులు బాగుచేయబడును. 15 రోజులకు సరిపడు ఔషధం రు 20-0-0 లు.

అనేక వేలమందికి బాగుచేసియున్నాము.

డాక్టర్ పి సుబ్రహ్మణ్యం-చక్కిపురం- నెల్లూరు

పరిణామశూలలకు స్పెషలిస్టు.)

శాస్త్రీయ ఆయుర్వేద పేటెంటు ఔషధములకు..
క్షీరసముద్రం ఫార్మసీ
రాజమండ్రి

పసిపిల్లలకు

*

అజీర్ణము మిరి విరుగుబల్యాది వచ్చును. అపైన పాండువు. కామెం. వాపు. మొదలగు దారుణవ్యాధులు కల్గును. విరుగువచ్చినతర్వాత అదిపోగొట్టుకొనులకుమందులు పెట్టుటకన్న విర్ధం కజీర్ణము రాకుండి తేసికొనుటమే మంచిది. అందుకు

బాలసఖి

వాడుము. ఇది అజీర్ణము, ఆకలి కాకుండుట మలబద్ధము, పీటివంన కడుగు తెయిట. జ్వరము మొదలగు వ్యాధులు పోగొట్టి, విర్ధం మంచిఅగ్ని, తత్వాహము, ఆరోగ్యము, బలము నొసంగును. పీసా 2—0—0

సి. ఆర్. గోపాల్‌బ్రదర్స్.

బ్రాంకురోడ్డు :: :: నెల్లూరు

కుష్ఠు * బొల్లి

మేహమచ్చలు - సెగ - సవాయి వగయిరా వ్యాధులకు గ్యారంటీ చికిత్స.

వెంటనే క్యాటలాగుకు వ్రాయుడు.

వి. వి. రెడ్డి - ప్రొప్రయిటరు.

వి. రెడ్డి అండ్ కో. [రిజిస్టర్డు]

గోపాలపురం - తూర్పు గోదావరిజిల్లా.

—(వయా) - తాడేపల్లి—

50 సంవత్సరాలుగా లోక ప్రఖ్యాతిచెందిన

కామజ్యోతివటి

ఇది ధాతుక్షీణత, హస్తక్రియ, శీఘ్రస్ఖలనము మొదలగువానిని తొలగించి కుంభవీర్యమును పుట్టించి వృద్ధిచేయును. దాంపత్యకలహమును సుళువుమొందుటకు శ్రేష్ఠమైనది. వెల రు 1-8-0

కామిస్తంభిన

రతిక్రీడయందు పాటలేని ఆనందమిచ్చును. వీర్యమును స్తంభించుటకు శ్రేష్ఠమైనది. ఆశ్చర్యకలయిన యువకులకు, వృద్ధులకు ప్రాణప్రదమిచ్చును. వెల రు 2-8-0

* మదనమంజరి ఫార్మసీ *

184, వైకాలజాబురోడ్డు - మద్రాసు.

నెల్లూరు అర్కాట్ ఫార్మసీ.

లోకాభిరామాయణం

[1 వ పేజీ తరువాయి]

ఓలిఫాంట్ జులై 14 నాటి వెలికి విలేఖరు లతో చెప్పినారు. యుద్ధం అంతమై నాలుగు అయిదేండ్లైనది. అయినా, రష్యాపట్ల విశే షంగా అనుమానాలు తీరిపోవడం లేదట.

మార్షల్ ఓలిఫాంట్ ఆస్ట్రేలియా కేం ద్రాలలో అణ్వాయుధనిర్మాణం చేయించుచున్న, బ్రిటిష్ వారి ఆటం పరిశోధకుడుగా వచ్చాడు.

★

యూరపులో బ్రిటిష్ అమెరికా నాయకత్వ రాజ్యాల రక్షణమంత్రులయొక్క జులై 15 వ తేదీ యందు జరిగింది. పరస్పరసహాయం గురించి అయుధాల సరఫరాలను, ఎక్కడికి పంపించడం, ఇంకా కొత్తగా తయారైన ఆయుధములను గురించి చర్చలు జరిగినవి.

అమెరికా, కెనడా దేశాల ప్రతినిధులు సభలో హాజరైవుండిరి.

★

ప్రస్తుతం ఆసియాకు అమెరికా రాయబారి నిక్సర్ జోకర్ వచ్చారు. ఇతడొక సుప్ర సిద్ధమైన జర్నలిస్టు. జన్మభూమి అమెరికా. లోకంచూచాడు. మొన్న పడిపోయిన డచ్ విమా నంలో నిక్సర్ జోకర్ మరణించాడు.

ఆసియాను కమ్యూనిజం జయిస్తుందా? అని ప్రశ్నించి, అట్టి విజయమునకు కొన్ని ఆటంక ములను ఆయన పేర్కొన్నాడు: ట్రూమన్ విధానం, మెకార్థర్ అధిక సహాయ ప్రతిపా దన, అట్లాంటిక్ పరిగణించబడే పసిఫిక్ ఒప్పం దం, ఆసియాలోని స్వతంత్ర ప్రజలకు సాయుధ సహాయంచేసిన అమెరికా ఛత్రఛాయలోనుండు, ఆసియాలో అమెరికా లక్ష్యం సులభసాధ్యం. ఆసియాలో అమెరికాకు నిల్వనీడ, ఒక స్థావ రం అయినా వుండకలేదు అనికూడా నిక్సర్ జోకర్ తెలియజేశాడు.

మరణించేముందు ఈ పత్రికా విలేఖరి పం పిన వృత్తాంతమును ఆధారంగా సైగాన్ వెల్ల డించబడినవే పై వాక్యాలు.

★

ఆస్ట్రేలియాలో పొగ్గుసమ్మె, బ్రిటన్లో ఓడరేవుసమ్మె వ్రతిమించినవి. రెండుదేశాలలో అత్యవసర శాసనాలు ప్రయోగమై పోతూ వున్నవి. ఇంతలో ఒకసమాధానం కుదరగలదా?

చేతికిచ్చిన ఈ సహాయకశాసనాన్ని ఆదేశాల మాసోష్యలిస్టులు చారవిడుస్తారా?

★

ఆటంబాంబులతో మనుష్యులను చంపడమే గాక, అటంబాంబులతో జనాన్ని బ్రతికించేఉపా యంకూడా వున్నదట. ఇదివరకు ఈవుపాయం తెలిసివుంటే, హిరోషిమా (జపాన్) లో మరణించిన వారిలో సగానికి 66 మందిని కని సం బ్రతికించి వుండేవచ్చునని అమెరికా సైనిక వైద్య పరిశోధక మండలిప్రధాని వెల్లడించాడు.

ఆటంబాంబు నాడినుంచి ప్రజలసంరక్షణకై ఒక పూసవస్త్రాన్ని అమెరికా మిలిటరీశాఖ వారు ప్రయోగించి చూసినారట.

ఖరదుగాపూసుకోవడం, కాన్స్ కమింగ్ల అలెకు. ప్రపంచానికి ఇదేనా దారి?

లోగడ ఆటంబాంబునుంచి రక్షణకే శెల వన్నారు విజ్ఞానులు. ఇది కొంతమేలు.

ఏది ఎట్లున్నా, ఆటంబాంబులు బొక్కిడో ఒకకొత్తవకపకే తెలుసుకున్నామేమో! ఆటం యు ద్ధాన్ని వదిలిపెట్టదలచు!

గూడూరు ధర్మరాజుల తిరునాళ్ల

కార్యక్రమము

22—7—49 శుక్రవారం ధ్వజారోహణం.
23—7—49 శనివారము శిలగాత.
24—7—49 ఆదివారము ఎల్లకోస్కోవడు
25—7—49 సోమవారం పాండవజననము
26—7—49 మంగళ లక్కకోటదహనము
27—7—49 బుధవారం హిడింబవధ
28—7—49 గురువారం పగలు బకాసురవధ రాత్రి ద్రౌపదీస్వయంవరం
29—7—49 శుక్రవారం రాజసూయాగము
30—7—49 శనివారము మాయజూదం, ద్రౌపది వస్త్రాపహరణము
31—7—49 ఆదివారము వనవాసము
1—8—49 సోమవారం అరణ్యపర్వకథ
2—8—49 మంగళ విరాటపర్వకథ
3—8—49 బుధవారం ఉద్యోగపర్వము
4—8—49 గురువారం కీచకవధ
5—8—49 శుక్రవారం ఉత్తర గోగ్రహణ
6—8—49 శనివారము శ్రీకృష్ణ రాయబారం
7—8—49 ఆదివారము కాళీపూజ, ఇలావంతుని బలి
8—8—49 సోమవారం దుర్యోధనవధ
9—8—49 మంగళ అగ్నిగుండం
10—8—49 బుధవారము ధర్మోత్సవము
11—8—49 గురువారము ధ్వజావరోహణము
12—8—49 శుక్రవారము పట్టాభిషేకము
13—8—49 శనివారము విందులు

టోర్నమెంట్సు

అఖిలభారత గాంధీ మెమోరియల్ టోర్న మెంట్సు, నెల్లూరు కోలీగ్స్ ఆధ్వర్యాన, 5—8—49 నుండి వి. ఆర్. కాలేజి మైదానంలో జరుగును. ఫుట్ బాల్, బాడ్మింటన్, వాలీ బాల్ లలో పోటీలు జరుగును. పాల్గొనువారు 24—7—49 లోగ తెలుపవలెను.

పి. బలరామరెడ్డి — కార్యదర్శి, నెల్లూరు కోలీగ్స్ అసోసియేషన్.

నెల్లూరుజిల్లా విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గం రద్దు

5 మంది సభ్యులతో క్రొత్తకమిటీ నియామకం

ఆంధ్రరాష్ట్ర విద్యార్థికాంగ్రెసు ఆర్గనైజరు శ్రీ యం. మునిరెడ్డిగారిలా వ్రాయుచున్నారు:-

శ్రీ టి. రామమూర్తి అధ్యక్షులుగావున్న జిల్లా విద్యార్థి కాంగ్రెస్ రాష్ట్ర విధానాలనుండి వేరై, తిరస్కారంలో సూత్రమున్న భారత జాతీయ కాం గ్రెసును ధిక్కరించారు కాబట్టి, ఆ కార్యవర్గాన్ని రద్దుచేస్తూ, తిరిగా ఎన్నికలు జరిగేవరకూ విద్యార్థి కాంగ్రెస్ కార్యకలాపాలను నిర్వహించేందుకు యీ క్రిందిసభ్యులతో కమిటీ నియమించబడింది. 1ఎన్.వి. రమణారెడ్డి (కన్వీనరు) 2 బి. కాశయ్య 3 జి. సుందరరామరెడ్డి 4 సి. పరంధామరావు 5 ఏ. సుందరరామరెడ్డి. జిల్లా విద్యార్థికాంగ్రెస్ సభ్యులుగా పనిచేయుటకు కోర్కెగల అయుమంది సభ్యులు కోఆప్ట్ చేసుకోబడెదరు.

బోర్డులో సభ్యులను చేర్పించి, ఎన్నికలజరిపి విద్యార్థి కాంగ్రెస్ కార్యక్రమాన్ని అనరణలో

పెట్టుటకు యీ క్రింది సభ్యులతో ఒక కమిటీ ఏర్పా రచబడింది (1) ఏ. నాగేంద్రరెడ్డి (కన్వీనరు) (2) యస్. వి. రమణారెడ్డి (3) పి. రామమూర్తి (4) పి. వెంకటరెడ్డి (5) ఎన్. రఘురామయ్య (6) యం. కృష్ణయ్యనాయుడు (7) పి. వెంకటసుబ్బారెడ్డి.

వార్తాలహరి

తిరుగా డాక్టర్ ఘోష్?

పశ్చిమబెంగాల్ ప్రధానిగా బి. సి. రాయ్ ఐనను మాజీప్రధాని డాక్టర్ ప్రఫుల్లచంద్ర ఘోష్ నియమింపబడవచ్చునట. ఘోష్ మంత్రి వర్గం చాలా పాపులర్గా వుండేదని, కాంగ్రెస్ హైకమాండ్ కాంగ్రెస్ కి ఘోష్ అంటే ఇష్టమని, వారి అభిప్రాయంలో ప్రస్తుతానికి తోడ్పడగలవని బి. సి. రాయ్ మంత్రివర్గంలో రావడంతో వారిఆటలసాగించకుండా పోయిందనివార్త.

రాయ్ రావటంలేదు

పశ్చిమబెంగాల్ విషయం చర్చించుటకు నేత్ర చికిత్సకొరకు లోపలున్న ప్రధాని బి. సి. రాయ్ నెహ్రూ పిలుపుపై వస్తున్నాడనేవార్త నిజంకాదు. చికిత్స పూర్తికానిదే వచ్చేప్రశ్నేలేదని ఆయన ప్రకటించారు. అంటే పశ్చిమ బెంగాల్ కేసు వారి పరోక్షంలోనే పరిష్కరింప బడుతుందన్నమాట!

మద్రాసువిషయం 27 లేదా

కొందరు మద్రాసుమంత్రులపై ఆరోపణల విచా రణకై వర్కింగ్ కమిటీ నిర్ణయం 27 తేదీ సమా వేశంలోనట. ఈప్రశ్నను సర్దార్ చేతికిపట్టిచ్చినట్టు మరొకవార్త. ఏమైనా యీసమస్యను వర్కింగ్ కమిటీ న్యాయమూర్తుల నిష్పక్షపాత విచారణకే వదలిపెట్టవచ్చని యింకొకనమ్మకమైన వర్తమానం.

జిల్లాబోర్డు ఎన్నికలతేదీలు

ఆంధ్రదేశంలో జిల్లాబోర్డులకు ఆగస్టు 9, 10 తేదీలలో నామినేషన్లు తీసుకొందురు. పరిశీలన దినము 11 తేది. పోటీకీనవారి లిస్టుప్రకటన 16 తేది. ఉపసంహరణకు 19 తేది.

ఎన్నికలు సెప్టెంబరులో:- పశ్చిమ గోదావరి ఓటింగు 5 తేది,ఓట్లు లెక్కించడం 6 తేది, చిత్తూరుఓటింగు 6 తేది, ఓట్లలెక్క 7 తేది, తూ|| గోదావరి, బళ్లారి, కడప ఓటింగు 9, లెక్కింపు 10 తేది. కృష్ణ, కర్నూలు, అనంతపురం, నెల్లూరు పోలింగ్ 14, లెక్కపెట్టడం 15 తేది. గుంటూరు జిల్లాలో ఎన్నిక 19 తేది, లెక్కింపు 20 తేది.

సుందరయ్య పట్టుబడతాడా?

ప్రభుత్వానికి చిక్కకుండా తిరుగుతున్న ఆంధ్ర కమ్యూనిస్టునాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య తలంటి వారికి ప్రభుత్వానికి పట్టు బడేటట్లునని వదంతి — వుంది. ... విజయ పార్టీలో ఉత్తర ... ... జోష్- దగ్గర సూచిస్తున్నారు. ఆంధ్రలో సుందరయ్యకూ రాజేశ్వరరావు మధ్యనున్నారని, యీ రెండువర్గాలమధ్య వైమనస్యం తగ్గిపోవడం లేదని, ఏది పర్యవసానమే మున్ముందు జరగ వలసి వుంటుందని, సుందరయ్య కూడా త్వరలో బయటకు రావచ్చునివినికిడి.

కావలసినంత గుడ్డ

ఆహారముకాడా లభించని గ్రామాలలో నూలు, గుడ్డలదిగ్గి రవాణాకు విపరీతంగా నిర్బంధాలున్నాయని, దానివల్ల మిల్లుమాసిపోవు ఆయువుమీను యుండిగా ప్రభుత్వానికి తెలుపుట దానిపై టెక్స్టైల్ కమిషనర్ యీవివయమై పరిశీలించి, మిల్లువారు తమయిష్టం వచ్చినవారికి అనిల్వలను అమ్ముకోడానికి అవకాశం కల్పిస్తు న్నామని, అయితే కంట్రోలు తొలగించే ఆలో చనే లేదని ప్రకటించారు. మద్రాసురాష్ట్రంలో మిల్లువస్త్రాలసరఫరా నిబంధనలు సడలించారు. దీనివల్ల టోకుగాగాని, చిల్లరగాగాని వ్యాపారం చేసేవారికి కావలసినంత కోటా జిల్లాకలెక్టరు పెంచవచ్చు. టోకువర్తకులు రాష్ట్రంలోపల తమయిష్టంవచ్చిన చిల్లరవ్యాపారస్తులకు సరకును అమ్ముకోవచ్చునట.

రైతు పంచాంగం

— గమనిక —

1949 మే నెల 5 తేది మొదలు సెప్టెంబరు 19 తేది వరకు గురువు వక్రము కలదు. భారత దేశము పాలన అర్థచిక్కులుండును—

1949 జూలై నెల 21 తేది మొదలు శుక్రుడు పశ్చిమదిశ మఘాపంచక సంచారదోషము = కుజుడు ఆర్ద్రా నక్షత్ర సంచార దోషము కలవు. దేశంలో అత్యధికమైన ప్రతికూలమైన చిరు వర్షములుండును—

— జులై నెల —

23. శని. త్రయోదశి. రా. 2—59 గంటల వరకు
24. ఆది. చతుర్దశి. రా. 2—30 గంటల వరకు
25. సోమ. అమావాస్య. రా. 1-26 గంటల వరకు
26. మం|| శుద్ధ పా|| రా. 12—3 గంటల వరకు
27. బుధ. విదియ రా. 10—10 గంటల వరకు
28. గురు. తదియ రా. 8—13 గంటల వరకు
29. శుక్ర. చవితి సా. 5—56 గంటల వరకు

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

ఏమండోయ్! ★ ★ ★ ★

శ్రావణమాస మొచ్చిందిగదూ!

శుభస్యశీఘ్రం అన్నారు పెద్దలు

మీరు నెల్లూరుకుపోయి చిన్నబజారులో

లక్ష్మీ స్టోర్సు

అని వుందిగదా. అక్కడకుపోయి మీకు కావలసిన, కిళ్ళకారకాలేమి, ఫాన్సీ ఫ్యాన్సీచీరలు రకాలేమి, దోవతులరకాలేమి, ఫాబ్రిక్సు రకాలేమి, షర్టింగ్ రకాలు యింకా, యింకా అనేకరకాలున్నాయట. త్వరగా తీసుకరండి. మంచిరకాలు అయిపోతాయేమో, పోంటే అయిపోతే దొరకవు.

మరచిపోకండి "లక్ష్మీ స్టోర్సు"

చిన్నబజారు — నెల్లూరు.

Printer Publisher & Managing Editor N. V. Rama Naidu Zamin Ryot Power Press 170 Thipparajuvari St., Nellore